AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




akshithanews akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 246 | శనివారం 11, మే 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

# మత చిచ్చుతో శాంతి భద్రతలకు భంగం

**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

హైదరాబాద్‌కు వచ్చే పెట్టుబడులు గుజరాత్‌కు తరలించుకుపోవాలనేది బీజేపీ కుట్ర అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శిం చారు. అభివృద్ధి జరగాలన్నా.. ప్రాజెక్టులు పూర్తి కావాలన్నా.. రాష్ట్రం ప్రశాంతంగా ఉండాలని చెప్పారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో ఉన్న మతకలహాల వల్లే ఆ రాష్ట్రానికి పెట్టుబడులు రావడం లేదన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా షాద్‌నగర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర బహిరంగ సభలో రేవంత్ ప్రసంగించారు. హైదరాబాద్‌కు ఓఆర్‌ఆర్, విమానాశ్రయం, పరిశ్రమలను గత కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకొచ్చిందని గుర్తు చేసిన రేవంత్.. అవన్నీ వచ్చాకే రంగారెడ్డి జిల్లాలో భూముల ధరలు అమాంతం పెరిగాయన్నారు.



"మత కలహాలు లేవు కాబట్టే హైదరా బాద్ ఖ్యాతి అంతర్జాతీయంగా పెరిగిం ది. గుజరాత్ కంటే హైదరాబాద్ ఖ్యాతి పెరగడంతో దానిని తగ్గించేందుకు కుట్రలు చేస్తున్నారు. మతచిచ్చు పెట్టి శాంతిభద్రతలు చెడగొట్టాలని చూస్తున్నారు. బీజేపీ వాళ్ల మాటలు నమ్మి రాష్ట్రాన్ని ఆగం చేసుకోవద్దు. ఎయిర్‌పోర్టు వరకు మెట్రో తెస్తా. ఆ తర్వాత షాద్‌నగర్ వరకు విస్తరిస్తా. ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చేందుకు కృషి చేస్తాం. పాల మూరు బిడ్డకు, ఢిల్లీ సుల్తాన్‌లకు మధ్య జరుగుతున్న పోరు ఇది. షెడ్డుకు పోయిన కారు.. మళ్లీ తిరిగిరాదని చెప్పాను. కారు తుప్పుపట్టిపోయినందువల్లే.. కేసీఆర్ బస్సెక్కి తిరుగుతున్నారు" అని రేవంత్ వ్యాఖ్యానించారు.



# కవిత బెయిల్ పిటిషన్ విచారణ.. ఈనెల 24కి వాయిదా

బెయిల్ తిరస్కరణపై హైకోర్టులో కవిత సవాల్
విచారణకు స్వీకరించిన హైకోర్టు
మధ్యంతర బెయిల్ అంశాన్ని పరిశీలిస్తాం..
ఈడీ సమయం కోరడంతోనే 24 కి వాయిదా

వార్త 2లో

# 13న వేతనంతో కూడిన సెలవు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణలో ఈ నెల 13వ తేదీన 17 ఎంపీ స్థానా లకు ఎన్నికలు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ని యోజకవర్గానికి ఉప ఎన్నిక నేపథ్యంలో రాష్ట్ర ప్రభు త్వం సెలవు విషయం కీలక నిర్ణయం తీసుకుంది. మే 13న వేతనంతో కూడిన సెలవు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ ఉత్తర్వులను అమలు చేయాలని జిల్లా కలెక్టర్లకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ఈ సెలవు నిబంధనలను కచ్చితంగా అన్ని కంపెనీలు, సంస్థలు అమలు చేయాలని వెల్లడించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని, లేదంటే తమకు ఫిర్యాదు చేయాలని అధికారులు కోరా రు. అయితే ఎన్నికల్లో ఓటర్ల భాగస్వామ్యాన్ని ప్రోత్సహి ంచేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# రంగు ఆధారంగా ప్రజలను విభజించేందుకు కుట్రలు

- బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎప్పటికీ ఒక్కటే
- లక్షల కోట్లు విడుదల చేశారు అవన్నీ అవినీతిపరుల పాలు
- ప్రధాని నరేంద్ర మోడీ

వివరాలు 2లో..



# ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో అర్వింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్



వార్త 2లో

# బిజేపి పాలనలో నిత్యావసర ధరలకు రెక్కలు : మంత్రి ఉత్తమ్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

గతంలో ఏ ప్రధాని కూడా మోదీలా దిగిజారి మాట్లా డలేదు. ఆర్థిక విధానల్లో బీజేపీ పూర్తిగా విఫలమైందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఫైర్ అయ్యారు. బీజేపీ పాలనలో దేశంలో నిత్యావసర ధరలు విపరీతంగా పెరగడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 70 ఏండ్లలో ఎన్నడూ లేనం తగా నిరుద్యోగం 40 శాతానికి పెరిగిందన్నారు. రైతు



ల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పిన బీజేపీ రైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా నల్ల చట్టాలు తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఉద్యమిస్తే తప్పా వాటిని రద్దు చేయలేదన్నారు. కేంద్రంలో 30 లక్షల ఉద్యోగాలు ఉంటే భర్తీ చేయడలం లేదని ఆరోపి ంచారు. అగ్నివీర్ పథకం దేశ సంరక్షణకు ప్రమాదక రమన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఓటుతో బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.



# పేదలు లేరు... అంతా పెద్ద గద్దలే అదే బిజేపి ఎజెండా

**మోదీపై మండిపడ్డ కేసీఆర్**

వార్త 2లో



# రేవంత్‌ది రివర్స్ పాలన

**హుస్నాబాద్ ప్రచారంలో హరీశ్ రావు విమర్శలు**

వార్త 2లో

# మీరు మాట్లాడితే సెక్యులర్.. మేం మాట్లాడితే మతతత్వమా ..

వార్త 2లో



# అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసు ఐదుగురికి కండిషనల్ బెయిల్ మంజూరు

వార్త 2లో

# కవిత బెయిల్ పిటిషన్ విచారణ.. ఈనెల 24కి వాయిదా

**బెయిల్ తిరస్కరణపై హైకోర్టులో కవిత సవాల్**

**విచారణకు స్వీకరించిన హైకోర్టు**

**మధ్యంతర బెయిల్ అంశాన్ని పరిశీలిస్తాం..**

**ఈడీ సమయం కోరడంతోనే 24 కి వాయిదా**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మద్యం పాలసీ కేసులో కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణను ఢిల్లీ హైకోర్టు వాయిదా వేసింది. తదుపరి విచారణను మే 24వ తేదీకి వాయిదా వేసింది. బెయిల్ కోరుతూ కవిత మొదట రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. అక్కడ చుక్కెదురు కావడంతో ఆమె హైకోర్టును ఆశ్రయించారు. కవితకు మధ్యంతర బెయిల్ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని, అయితే విచారణ అనంతరం నిర్ణయం వెలువరిస్తామని కోర్టు తెలిపింది. అయితే ఈ బెయిల్ పిటిషన్‌పై వాదనలకు ఈడీ సమయం కోరింది. దీంతో విచారణను రెండు వారాల పాటు వాయిదా వేసింది. గడువులోగా ఈడీ తన స్పందనను తెలియజేయాలని జస్టిస్ స్వరణ కాంత శర్మ ఆదేశించారు.

# ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో అర్వింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్

**ఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

సీఎం, ఆప్ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్‌కు ఊరట లభించింది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో అరెస్టై జైలులో ఉన్న కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ సుప్రీంకోర్టు ఉత్తర్వులిచ్చింది. జూన్ 1న కేజ్రీవాల్ బెయిల్ గడువు ముగియనుంది. బెయిల్ గడువు ముగియగానే జూన్ 2న జైల్లో సరెండర్ కావాలని కేజ్రీవాల్‌ను కోర్టు ఆదేశించింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తనను అరెస్టు చేయడాన్ని సవాల్ చేస్తూ.. ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వీలుగా మధ్యంతర బెయిల్ కోసం అభ్యర్థిస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఆ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం శుక్రవారం కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. కాగా, ప్రస్తుతం ఢిల్లీలోని తీహార్ జైలులో ఉన్న కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని కోర్టు మంగళవారం మే 20 వరకు పొడిగించింది. అదేవిధంగా కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్‌ను గురువారం సుప్రీంకోర్టులో ఈడీ వ్యతిరేకించింది. సుప్రీంకోర్టులో దాఖలు చేసిన తన అఫిడవిట్‌లో ఎన్నికల ప్రచారం చేసే హక్కు ప్రాథమికమైనది కాదని దర్యాప్తు సంస్థ పేర్కొన్నది. ఎన్నికల ప్రచారం కోసం మధ్యంతర బెయిల్ ఇచ్చినట్లయితే ఇక ముందు ఏ రాజకీయ నాయకుడిని కూడా అరెస్టు చేయడం, జ్యుడీషియల్ కస్టడీలో ఉంచడం సాధ్యం కాదని ఈడీ వాదించింది. అయితే కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్ పిటిషన్‌ను వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో దాఖలు అఫిడవిట్‌పై కేజ్రీవాల్ లీగల్ టీమ్ అభ్యంతరాలు లేవనెత్తింది. దీనిపై సుప్రీంకోర్టు రిజిస్ట్రీకి అధికారికంగా ఫిర్యాదు చేసింది. కాగా, ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్‌ను మార్చి 21న ఆయన అధికారిక నివాసం నుంచి అరెస్టు చేసింది. ఈ కుంభకోణం వెనుక కీలక నిందితుడు ఆయనేనని, మద్యం వ్యాపారుల నుంచి కిక్‌బ్యాక్‌లు డిమాండ్ చేయడంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారని ఈడీ ఆరోపించింది.

# రేవంత్ ది రివర్స్ పాలన

**అన్ని వర్గాలను మోసం చేసింది కాంగ్రెస్**

**మహిళలకు ఇస్తానన్న 2500కు మంగళం**

**కల్యాణ లక్ష్మీలో తులం బంగారం మాయం**

**విద్యుత్ కోతలతో కాలిపోతున్న మోటార్లు**

**ఉలుకు పలుకు లేని ప్రభుత్వం**

**రేవంత్ ను మించి ఆబద్దాలాడుతున్న రాహుల్, ప్రియాంకాలు**

**హుస్నాబాద్ ప్రచారంలో హరీశ్ రావు విమర్శలు**

**హుస్నాబాద్,అక్షిత ప్రతినిధి :**

ప్రస్తుత ప్రభుత్వం రివర్స్ గేర్‌లో నడుస్తోందని ఎద్దేవా చేశారు మాజీ మంత్రి హరీశ్ రావు. కేసీఆర్ పాలనలో విద్యుత్ నిరంతరం ఉండేదని.. ఇప్పుడు నిత్యం సరఫరా నిలిచిపోతోందన్నారు. రైతులు, నిరుద్యోగులను ఈ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు అన్ని వర్గాలను మోసం చేశారని విమర్శించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్‌కు మద్దతుగా నేడు నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామన్నా రని.. 5 నెలలవుతున్నా దిక్కులేదని విమర్శించారు. కల్యాణ లక్ష్మి చెక్కు బౌన్స్ అయింది.. తులం బంగారం తుస్సుమన్నదని చెప్పారు. పెండ్లి చేసుకున్న వాళ్లకు తులం బంగారం ఇస్తామన్న హామీ అమలు కాలేదన్నారు. పైగా కాంగ్రెస్ వచ్చాక బంగారం ధరలు కొండెక్కాయని, కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ నిలిచిపోయిందని చెప్పారు. కేసీఆర్ ఇవ్వడం లేదని విమర్శించారు. ప్రియాంక గాంధీ గతంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి హుస్నాబాద్‌కు వచ్చినప్పుడు తాము గెలిస్తే ఇక్కడ మెడికల్ కాలేజీ ఇస్తామని చెప్పారని గుర్తించారు. ఆ హామీ ఏమైందని ప్రశ్నించారు. మహిళల ఖాతాల్లో రూ.2500 జమ చేశామని రాహుల్ గాంధీ చెప్పారని, ఆయన అబద్ధాల గాంధీగా మారారని చెప్పారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, రూ.15 వేల రైతుబంధు, ధాన్యానికి రూ.500 బోనస్ రాలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. హైదరాబాద్ సరూర్‌నగర్‌లో నిర్వహించిన రాహుల్ గాంధీ మీటింగ్ తుస్ మన్నది. 30వేల కుర్చీలు వేసి కూలర్లు పెడితే పట్టుమని 3 వేల మంది కూడా రాలేదని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి రోడ్డు మీదకి పోయి లోపలకు రండని బ్రతిమిలాడిన ఎవరూ వస్తలేరని చెప్పారు. పొరపాటున కాంగ్రెస్ కి ఓటేస్తే తాము ఏమీ ఇవ్వకపోయినా గెలిపించారనే భావనతో ఉన్న పథకాలను సైతం రేవంత్ ఆపివేస్తారన్నారు ప్రజలందరూ అన్ని ఆలోచించి మంచి చేసే బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు హరీశ్ రావు..

# మీరు మాట్లాడితే సెక్యులర్..మేం మాట్లాడితే మతతత్వమా .. కెసిఆర్ కు బండి ప్రశ్న

**కరీంనగర్, అక్షిత ప్రతినిధి :**

మతం గురించి మీరు మాట్లాడితే సెక్యులర్ మేం మాట్లాడితే మతతత్వమా? అని కెసిఆర్ ను బిజెపి ఎంపి బండి సంజయ్ ప్రశ్నించారు. కరీంనగర్‌కు వచ్చి 80 శాతం ఉన్న హిందువుల గురించి మాట్లాడకుండా, 20 శాతం ఉన్న ముస్లింలను ఒక్కటి కావాలని పిలుపునివ్వడం ఏమిటంటూ గులాబీ బాస్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ లో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ, హిందువులకు వ్యతిరేకంగా మాట్లాడిన బిఆర్ ఎస్ పార్టీ కి ఈ ఎన్నికలలో కరీంనగర్ ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపు ఇచ్చారు.. నీ గడీలు బద్దలు కొట్టిం..నీ మెడలు వంచి..నీ ప్రభుత్వాన్ని గద్దె దించి.. నిన్ను ఫామ్ హౌస్ నుంచి గుంజుకొచ్చి ధర్నా చౌక్ వద్ద నిలబెట్టింది నేనే అంటూ కెసిఆర్ కు గుర్తు చేశారు బండి. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఆయన పెట్టిన పోలీస్ వలయాన్ని చేధించుకొని హైదరాబాద్ భాగ్యలక్ష్మి ఆలయం వద్దకు వెళ్లి జైశ్రీరామ్ అని గర్జించిన వ్యక్తిని తానే అన్నారు. సూటిగా చెబుతున్నానని, హిందువుల కోసం పని చేస్తానని, కరీంనగర్ అభివృద్ధి కోసం పని చేస్తానని, మోదీ బాటలో పయనిస్తానని తెలిపారు. దీంతో.. కరీంనగర్‌కు వచ్చిన కేసీఆర్ ఓ వర్గం ఓట్లను ఏకం కావాలని చెబుతున్నారనిఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి ఓడిపోతే ఆ మతం పుచ్చుకొని రాజకీయాల నుంచి తప్పుకుంటావా? అని సవాల్ చేశారు. తాను ఓడిపోతే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని చెప్పారు. కేసీఆర్ హిందూ ధర్మాన్ని హేళన చేసేలా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని అందరూ గుర్తించాలన్నారు. ఇక హిందువులంతా ఒక్కటైతే ఎలాంటి గుణపాఠం ఉంటుందో నిరూపించుదామన్నారు.

# రంగు ఆధారంగా ప్రజలను విభజించేందుకు కుట్రలు

**బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎప్పటికీ ఒక్కటే**

**లక్షల కోట్లు విడుదల చేశారు అవన్నీ అవినీతిపరుల పాలు**

**ప్రధాని నరేంద్ర మోడీ**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

లక్షల కోట్లు విడుదల చేశారు అవన్నీ అవినీతి పరుల పాలయ్యా యని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. శుక్రవారం ఆయన నారా యణపేట జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పాల్గొని మాట్లాడుతూ తాను ఆర్ఆర్ ట్యాక్స్ విషయంలో ఎవరి పేరు చెప్పలేదని.. గుమ్మడి కాయ దొంగ ఎవరంటే.. భుజాలు తడుముకున్నట్లుగా సీఎం రేవం త్‌రెడ్డి ప్రెస్ మీట్ పెట్టాడని, ఇక్కడే అసలు దొంగ బయటపడ్డాడని అన్నారు. మహబూబ్‌నగర్ ప్రాంతాన్ని బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు తమ స్వార్థ రాజకీయాలకు వాడుకున్నారని, అభివృద్ధిని మరిచారని చురకలంటించారు. పాలమూరుకు కృష్ణా, తుంగభద్ర నదుల ఆశీర్వాదం ఉందని.. సాగు నీటీ ప్రాజెక్టులకు రూ.వేల కోట్లు ఇచ్చినా సద్వినియోగం చేసుకోలేదని తెలిపారు. దీంతో ఈ ప్రాంతం ప్రజలకు ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని అన్నారు. కాంగ్రెస్ రాకుమారుడు ఎన్నికలు రాగానే విద్వేషమనే విషాన్ని చిమ్ముతున్నాడని మండిపడ్డారు. రంగు ఆధారంగా ప్రజలను విభజించేందు కు కుట్రలు చేస్తున్నాడని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎప్పటికీ ఒక్కటేనని.. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ మెజారిటీ సీట్లు సాధించడం ఖాయమన్నారు. కాంగ్రెస్ నేతలు పదే పదే తమ ప్రసంగాల్లో కేంద్రంలో మళ్లీ బీజేపీ గెలిస్తే రిజర్వేషన్లను ఎత్తివేస్తుందని ప్రచారం చేస్తున్నారు. దేశంలో హిందువులను ద్వితీయ శ్రేణి పౌరులుగా చేయాలని కాంగ్రెస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. మత పరమైన రిజర్వేషన్లను ఆనాడు అంబేద్కర్ కూడా వ్యతిరేకించారని ప్రధాని గుర్తుచేశారు. కులాల పేరిట, మతాల పేరిట దేశాన్ని కాంగ్రెస్ విభజించిందని మండిపడ్డారు. దేశం గురించి కాంగ్రెస్‌కు ఏనాడూ పట్టింపులేదని.. రాజకీయ లబ్ది మాత్రమే పార్టీకి ముఖ్యం అని విమర్శించారు. మతపరమైన రిజర్వేషన్లు ఇస్తే.. మతమార్పిడులు పెరిగే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ ప్రాంతాన్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు తమ స్వార్థానికి వాడుకున్నారని మండిపడ్డారు. ఈ ప్రాంతానికి కృష్ణా, తుంగభద్ర నదుల ఆశీర్వాదం ఉందన్నారు. మహబూబ్‌నగర్ ప్రాజెక్టులకు వేల కోట్లు ఇచ్చినా సద్వినియోగం కాలేదని అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికీ ఈ ప్రాంత ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన దుస్థితి ఉందని ఆవేదన చెందారు. ఇవేవీ కాంగ్రెస్ రాకుమారుడికి పట్టవని.. ఎన్నికలు రాగానే విద్వేష ప్రసంగాలు చేయడం మాత్రమే తెలుసని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ రాకుమారుడి రాజగురువు మనల్ని రంగు ఆధారంగా విభజిస్తున్నారని కీలక ఆరోపణలు చేశారు. శరీర రంగును బట్టి దక్షిణ భారత్ వాళ్లు ఆఫ్రికన్లు అని మాట్లాడుతు న్నారని చెప్పారు. కాంగ్రెస్‌కు హిందువులు అంటే గిట్టదని అన్నారు. హిందువుల పండుగలు అంటే ఏమాత్రం వారికి నచ్చదని తెలిపారు. తాను గుడికి వెళితే కూడా దేశ వ్యతిరేకమైన పనిచేస్తున్నానని విమర్శలు చేస్తున్నారని ఆవేదన చెందారు.

# పేదలు లేరు... అంతా పెద్ద గద్దలే అదే బిజేపి ఎజెండా

## మోదీపై మండిపడ్డ కేసీఆర్

**రాజన్న సిరిసిల్ల, అక్షిత ప్రతినిధి :**

బీజేపీ ఎజెండాలో పేదలు లేరు కానీ పెద్ద పెద్ద గద్దలు ఉన్నారని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణకు చేసిందేమీ లేదని కేసీఆర్ మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా.. దేవుని పేరు కూడా ఉండాలని వేములవాడ రాజన్న పేరును సిరిసిల్ల జిల్లాకు పెట్టుకున్నాం. లోక్‌సభ ఎన్నికల్లో మూడు పార్టీలు రంగంలో ఉన్నాయి. ఏ పార్టీలు ఏం చేశాయో మీకు అందరికీ బాగా తెలుసు. నిన్న ఈ వేములవాడకు ప్రధాని మోదీ వచ్చారు. ఆయన పక్కనే బండి సంజయ్ ఉన్నాడు. దేశం కోసం ధర్మం కోసం అని మాట్లాడే ప్రధాని మోదీ, హిందూ హిందూ అని మాట్లాడే బండి సంజయ్ వేములవాడకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. వేములవాడ దేవస్థానాన్ని బాగు చేస్తామని చెప్పారా..? అది కూడా లేదు. ఇరుకుగా ప్లేస్ ఉందని చెప్పి నేను అక్కడొచ్చి 35 ఎకరాలు ఇప్పించి అభివృద్ధి చేసే ప్రయత్నం చేశాను. బండి సంజయ్ రూపాయి అడగలేదు.. మోదీ ఇవ్వలేదు అని కేసీఆర్ మండిపడ్డారు. ఇది చేనేతలు ఎక్కువగా నివసించే ప్రాంతం. గతంలో చేనేతల ఆత్మహత్యలు జరిగితే కన్నీళ్లు పెట్టుకున్నా.. బాధపడ్డాను. అనేక స్కీమ్స్ తెచ్చి బతుకమ్మ చీరలు, స్కూల్ డ్రస్సులు, క్రిస్మస్, రంజాన్ కానుకలు ఆర్డర్లుగా ఇచ్చి చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాం. రూ. 372 కోట్ల బకాయిలు రావాల్సి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇవ్వమని అడిగితే నిరోధ్‌లు, పాపడలు అమ్ముకోండని కాంగ్రెస్ నేతలు అంటే కోపం వచ్చి ఒక మాట అన్నాను. దాంతో నా మీద 48 గంటల నిషేధం పెట్టారు. చేనేత, పద్మశాలిలను అవమానించారని మాట్లాడితే నిషేధం పెట్టారు. దేశంలో తొలిసారి చేనేత మీద జీఎస్టీ వేసిన మొదటి ప్రధాని మోదీ. ఏ ప్రధాని కూడా చేనేతపై జీఎస్టీ విధించలేదు. కానీ మోదీ విధించారు. చేనేతలకు ఉన్న ఇన్సూరెన్స్‌తో పాటు అన్ని స్కీమ్స్ రద్దు చేశారు మోదీ. చేనేత కార్మికులంటే లెక్కనే లేదు. బీజేపీ ఎజెండాలో పేదలు, కార్మికులు, రైతులు, ఆటో రిక్షా కార్మికులు ఉండనే ఉండరు. పెద్ద పెద్ద గద్దల ఎజెండా ఉంటది. అదానీ అంబానీ లాంటి లక్షల కోట్ల శ్రీమంతులకు కార్పొరేట్ ట్యాక్స్‌లు రద్దు చేస్తరు తప్ప పేదవాళ్లకు మంచి చేయలేదు అని కేసీఆర్ మండిపడ్డారు. 2014లో నేను ప్రధానిగా గెలిచిన తర్వాత 15 లక్షలు ఇస్తానని చెప్పాడు. 15 లక్షలు కాదు.. పదిహేను రూపాయాలు కూడా రాలేదు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ రాలేదు. అచ్చేదిన్ రాలేదు. బేటీ పడావో బేటి బచావో వచ్చిందా..? జన్ ధన్ ఖాతా ఏమైనా జరిగిందా డబ్బాలో రాళ్లు వేసి ఊపినట్టే కానీ ఏం జరగలేదు. ఎవరికి కూడా న్యాయం జరగలేదు. గొల్లకుర్మలకు గొర్రెలు ఇస్తుంటే అడ్డు పడ్డరు. మోదీ గెలిస్తే పెట్రోల్, డీజిల్ ధర 400 దాటుతది. మోసపోతే గోసపడుతాం.. జాగ్రత్త అని మనవి చేస్తున్నా అని కేసీఆర్ పేర్కొన్నారు.

# మృతునికుటుంబానికి ఆర్థిక సహాయం

**వేములపల్లి అక్షితప్రతినిధి:**

మండలంలోని లక్ష్మీదేవి గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్కలగుట్ట గ్రామానికి చెందిన పల్లా వెంకటయ్య ఇటీవల మృతిచెందడం జరిగింది . స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న సల్కునూరు ప్రాథమిక వ్యవసాయసహకార సంఘం చైర్మన్ గడ్డం స్వురధర్ రెడ్డి శుక్రవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుడు వెంకటయ్య కుటుంబాన్ని అన్ని విధాలుగా అండగాఉండిఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సల్కునూరు సహకార సంఘం డైరెక్టర్ పల్లా భిక్షం,మృతుని కుటుంబ సభ్యులు లక్ష్మీకాంత, సరోజ, రమ్య, వింధ్య,బిక్షం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు .



# కాంగ్రెస్ పార్టీ ఇచ్చే వాగ్దానాలను నెరవేరుస్తుంది

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ పార్టీ ఇచ్చే వాగ్దానను నెరవేరుస్తుందని మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో రఘు రెడ్డి గెలుపు కోసం భారీ మోటార్ సైకిల్ ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఎం.జి రోడ్ లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన సభలో ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో వార్ వన్ సైడ్ మాత్రమే అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల వాగ్దానాలను తప్పకుండా నెరవేరుస్తుంది. ఇందిరమ్మ కమిటీల ద్వారా పేదలకు ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్ ఇస్తామన్నారు. సూర్యాపేట పట్టణంలో ప్రజలు, మండల, గ్రామ సమస్యలు నా దగ్గరికి తీసుకురండి నేను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. కుందూరు జానారెడ్డి దేశంలో అందరికన్నా ఎక్కువ రాజకీయ పదవులు చేపట్టి అభివృద్ధి కార్యక్రమాలు చేసిన నాయకుడని అన్నారు. రఘువీర్ రెడ్డి ఈ ప్రాంతంలో ఎంపీ అయితే ఎన్నడూ చూడలేని అభివృద్ధి చేస్తారనీ తెలిపారు. ఈ ఎన్నికల్లో 40 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త ఓటు వేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఇండియా కూటమిలో ఉన్న వామపక్ష పార్టీలు కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తున్నాయని, ఆ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అభ్యర్థి రఘువీర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ మెంబర్ సర్వోత్తమ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు వెంకయ్య, దోసపాటి గోపాల్, నల్లగొండ డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుప్పుల వీణారెడ్డి, పోతు భాస్కర్, జ్ఞాన సుందర్ నూకల సుదర్శన్ రెడ్డి, తండుశ్రీనివాస్, అంజద్ అలీ, కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్లు ఎలిమినేటి అభినయ్ జహీర్, భైరు శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.



# రామన్నపేటలో బూర నర్సయ్య గౌడ్ గెలుపుకు విస్తృత ప్రచారం





**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండల కేంద్రంలో బూర నర్సయ్య గౌడ్ గెలుపుకు శుక్రవారం ఉదయం 38వ బూత్ అధ్యక్షులు గురుకు సైదులు ఆధ్వర్యంలో రామన్నపేట కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ,బంటువాడ,ఇంటి ఇంటికి తిరుగుతూ విస్తృత ప్రచారం చేశారు. బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సింగిల్ విండో డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ని గెలిపించి, మోడీ గారికి మద్దతు తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కొమ్ము యాదయ్య, గురుకు జ్యోతి, నకిరే కంటి సుదర్శన్ సింగం లింగయ్య కట్కూరి బిక్షపతి కూనూరు సుధాకర్ సుర్వీ హరిబాబు గొరిగే బీరప్ప బోడ యాదగిరి రవ్వ పాండు కైరంకొండ సంతోష్ కట్కూరి అరవింద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల కార్డు ఇంటింటి ప్రచారం

### కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారంలో పాదాభివందనాలు చేసిన కుమ్మరి నాగప్ప



**కొడంగల్, అక్షిత ప్రతినిధి :**

కొడంగల్ నియోజకవర్గం అంగడి రైచూర్ మరియు ధర్మపురం గ్రామంలో ఇంటింటి ప్రచారం ముమ్మురంగ సాగుతుంది. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల మేనిఫెస్టో ప్రకారంగా తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మరియు తిరుపతి రెడ్డి ఆదేశాల ప్రకారం కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు వంశీ చందర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు అందించే పథకాలు ప్రజల్లోనికి తీసుకెళ్లాలని ఆరు గ్యారెంటీల కరపత్రాలను ఇంటింటి ప్రచారం చేరవేత.కార్యక్రమంలో పాల్గొన్నటువంటి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు నాయకులు కుమ్మరి నాగప్ప. బోయిని శ్రీనివాస్, అనిల్, చుక్కయ్య,వెంకట్ రెడ్డి, బోయిని రాములు, చిన్న, ఉప సర్పంచ్ సతీష్, బుగ్గప్ప కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీ మెజారిటీతో బీఆర్ ఎస్ అభ్యర్థిని గెలిపించడానికి సిద్ధమైన వరంగల్ ప్రజలు... మాజీ ఎమ్మెల్యే నరేందర్..



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ తూర్పు లో మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ తూర్పు ఇంచార్జ్ నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో 35,36,37,38, డివిజన్ లకు సంబంధించిన బిఆర్ఎస్ కార్నర్ మీటింగ్ ఖిలా వరంగల్ అమరవీరుల స్థూపం జంక్షన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా వరంగల్ తూర్పు ఎంపీ ఎలక్షన్ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య హాజరైనారు. ఈ విధంగా మాజీ ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతు ఈ వరంగల్ ఎంపీ ఎన్నిక తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యమకారుడికి మరియు ద్రోహులకు మధ్య జరుగుతున్న ఎన్నిక ఇది,రానున్న రోజులు అన్ని బిఆర్ఎస్ పార్టీ వే అంతే కాకుండా ఈ కష్ట సమయంలో పార్టీ కోసం కష్ట పడుతున్న ప్రతి కార్యకర్తను కాపాడుకునే బాధ్యత బిఆర్ఎస్ పార్టీ దే అంతేకాకుండా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కొత్తగా మళ్ళీ మోసం చేయాలనీ జనం లోకి వస్తున్నారు, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా జనాలను మళ్ళీ మోసం చేయాలనీ చూస్తే జనం తిరుగబడి బుద్ధి చెప్పే రోజు మే 13 న ఆసన్నం అయింది అంతేకాకుండా బిఆర్ఎస్ పార్టీ ఒక పేదింటి బిడ్డకు టికెట్ ఇచ్చి నిలబెట్టింది, కావునా ప్రజలు అందరూ సుధీర్ కుమార్ కి ఓట్ వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మెట్టు శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ రిజ్వానా శమిమ్ మాసూద్,స్థానిక 37 వ డివిజన్ కార్పొరేటర్ బోగి సువర్ణసురేష్, హరి రమాదేవి,అచ్చ విద్యాసాగర్ ,డివిజన్ ఇంచార్జు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ నిర్లక్ష్యంతో నిండు గర్భిణి మృతి

- ఆపరేషన్ చేయడంతో బాబు ప్రాణాలు క్షేమం
- మత్తు ఇంజక్షన్ రెండుసార్లు ఇచ్చారన్న బంధువులు
- అనేస్తేషియా డాక్టర్, మత్తు ఇచ్చారా లేదా?
- హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలని రాస్తారోకో









**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:**

ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి చౌరస్తా ఏరియాలో తిరుమల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో వైద్యురాలి నిర్లక్ష్యంతో నిండు గర్భిణి మృతి చెందడం పలువురిని కంటతడి పెట్టింది వివరలోకి వెళ్తే ఆలూరు మండలం కల్లెడ గ్రామానికి చెందిన పీట్ల సుమలత, వయసు(24) ను వర్ని మండలం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన గంగ సాయిలు, కు గత ఏడు సంవత్సరాల క్రితం వివాహం జరిపించారు. వారికి మూడు సంవత్సరాల కొడుకు ఉన్నారు. తిరిగి మరల గర్భం ధరించిన ఆమె డెలివరీ కోసం ఆర్మూర్ పట్టణంలోని తిరుమల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో అడ్మిట్ కాగా అదే రాత్రి ప్రసవం చేయడానికి డాక్టర్లు ఏర్పాట్లు చేశారు. ఆపరేషన్ చేసే సమయంలో ఏం జరిగిందో తెలియదు కానీ గర్భిణీ మృతి చెందింది అట్టి విషయాన్ని డాక్టర్లు రహస్యంగా ఉంచి ఉదయం కుటుంబ సభ్యులకు తెలియడంతో హుటాహుటిన కుటుంబ సభ్యులు తిరుమల హాస్పిటల్ వద్దకు చేరుకొని మృతి చెందిన గర్భిణీ చూసి కోపం తెంచుకొని హాస్పిటల్ పై దాడి చేయడానికి ప్రయత్నించగా ఆర్మూర్ ఎసిపి, సీఐ, బందోబస్తుతో హాస్పిటల్ దగ్గరికి వచ్చి దాడి జరగకుండా కట్టుదిట్టం చేశారు. జరిగిన పొరపాటును సమరస్యంగా పరిష్కరించుకోవాలని శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని మృతురాలి కుటుంబ సభ్యులకు తెలిపారు. అనంతరం గర్భిణీ కుటుంబ సభ్యులు హాస్పిటల్ ముందర రాస్తారోకో చేశారు. రాస్తారోకో వల్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడ్డది వాహనాలను వేరే మార్గం ద్వారా మళ్ళించారు. గొడవలు జరగకుండా హాస్పిటల్ ముందర పోలీసులు నిలబడ్డారు.

**గర్భిణి మృతి కారణానికి డబ్బే విలువ**

పోయిన ప్రాణం తిరిగి రాదనే జరిగింది ఏదో జరిగిపోయింది అనే మాటలతో మృతిచెందిన గర్భిణీ కుటుంబ సభ్యులకు మధ్యవర్తులు హజ్యం పోశారు. డాక్టర్ తో కొంత డబ్బును కుటుంబ సభ్యులకు ఇప్పించడానికి మధ్యవర్తుల ప్రయత్నం సఫలమైనట్లు తెలిసింది నిర్లక్ష్యానికి ఖరీదు కట్టి అటు డాక్టర్ ను ఇటు కుటుంబ సభ్యులను ఒప్పించి మృతురాలి శవాన్ని హాస్పిటల్ నుండి గ్రామానికి తీసుకెళ్లారు. అయితే సందేహం? అనస్తేషియా ఇవ్వాల్సిన మత్తుమందు డి జి ఓ వైద్య నిపుణురాలు, ఇచ్చిందా అనే సందేహం! అయితే మెదులుతోంది. ఇలాంటి హాస్పిటల్ ల పైన అనుభవం లేని డాక్టర్ల పైన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మహాత్ములకే మహాత్ముడు బసవేశ్వరుడు



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం నీరునెముల గ్రామంలో బసవేశ్వరుడి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించడం జరిగింది, ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త నోముల యాదగిరి మాట్లాడుతూ సమానవత్వ పదానికి పర్యాయపదం బసవేశ్వరుడు, ఆయన మాటలు మాత్రమే చెప్పకుండా ఆచరించిన వాడు అందరికీ ఆదర్శంగా నిలిచిన వాడు, భారతదేశంలో బుద్ధుడి తర్వాత అంతటి సంఘసంస్కర్త అంతకుమించి మానవతవాది సకల జనుల సమ భావనను లోకానికి అందించిన, మహోన్నత పండితుడు, అదేవిధంగా కుల మత వర్గ లింగ బేధాలను మనుషుల మధ్య చూపొద్దని చెప్పినవాడు ఆయన గొప్ప సాహిత్యవేత ఆయన కర్ణాటక రాష్ట్రంలో బీజాపూర్ జిల్లా అంగులేశ్వర భాగవతీలో 1134 లో జన్మించిన వారు అని ఆయన కొనియాడారు చిన్నతనం నుండి బసవేశ్వరుడు కర్మకాండలను వ్యతిరేకించాలని ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు చలమల గోవర్ధన్, కన్నెబోయిన పద్మ, ఆవుల ఎల్లయ్య, సుర్వి రమేష్, బొజ్జ కోటమ్మ, పార్వతమ్మ, లక్ష్మమ్మ, అలేఖ్య గౌతమి, పూజిత, తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానేశ్వర్ ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

చేవెళ్ల పార్లమెంట్ బిఆరెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరుతూ మైనారిటీ నాయకులు అన్వర్ షరీఫ్ ఆధ్వర్యంలో ప్రగతి ఎన్ క్లేవ్, నీలిమా గ్రీన్స్, నీలిమా హైట్స్ , రాధా మాధవ అపార్ట్ మెంట్స్ ఏరియాలో బిఆరెస్ అభ్యర్థి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలనే వ్యక్తి అయినా కాసానిని గెలిపించాలని కోరారు. బిఆరెస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చూసి విజ్ఞతతో అలోచించి ఓటు వేయాలని అభ్యర్థి%శీ%చారు. ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని, తప్పకుండ గెలుస్తామని బిఆరెస్ పార్టీ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోహన్ ముదిరాజ్, మహేందర్ ముదిరాజ్, ఖాజా, కిరణ్ యాదవ్, గంగాధర్ రావు ఇతర నాయకులు పాల్గొన్నారు.



## మసీదులు అభివృద్ధి చేసినాం గురుకుల పాఠశాలలు నిర్మించి నాణ్యమైన విద్య అందించాం ..మరొకసారి ఆశీర్వదించండి.. రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి డివిజన్ లోగల తారానగర్ మస్జీద్ ఈ హుస్సేనీ మరియు లింగంపల్లి మెయిన్ రోడ్డు యందు మోతి మస్జిద్ ల వద్ద చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ముస్లిం సోదరులకు స్థానిక నాయకులతో కలిసి కరపత్రాలను ఇచ్చి ప్రచారం చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మస్జీద్ ల వద్ద ఎన్నికల ప్రచారం అనంతరం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... తెలంగాణ తొలి ముఖ్యమం( తివర్యులు కేసీఆర్ ఆధ్వర్యంలోనే బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసిందని చెప్పారు. మరొకమారు కారు గుర్తుకు ఓటు వేసి కాసాని ని భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, బీఆర్ఎస్ ముస్లిం మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.



## పటాన్ చెరు రోడ్డు షోకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికార్య క్రమం నిర్వహించే స్థలాలను పర్యవేక్షించి పలు సూచనలు చేసిన కాట శ్రీనివాస్ గౌడ్



**పటాన్ చెరు అక్షిత ప్రతినిధి...**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు కి మద్దతుగా శనివారం పటాన్ చెరు పట్టణంలో నిర్వహించనున్న రోడ్డు షోకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కార్యస్థలాన్ని పరిశీలించి, పోలీస్ అధికారులకు పలు సూచనలు ఇచ్చిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ రోడ్ షో లో కార్యకర్తలు,నాయకులు , కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు,అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# ప్లాస్టిక్ కాలుష్యం

వాతావరణానికి, పర్యావరణానికి ప్లాస్టిక్ చేస్తున్న హాని ఇంతా అంతా కాదు. మానవాళితో పాటు భూమి మీద సమస్త జీవరాశి భవిష్యత్‌ను ఇది సవాల్ చేస్తోంది. అదే సమయంలో మానవాళి నిత్య జీవితంలో అంతగా ముడిపడిపోయింది కూడా! ప్లాస్టిక్ లేని జీవితాన్ని ఊహించడం అసాధ్యంగా మారింది. అంతేకాదు, దేశాల ఆర్థిక వ్యవస్థలను శాసించే స్థాయికి ప్లాస్టిక్ చేరింది. ప్లాస్టిక్ పరిశ్రమల మీద ఆధారపడి పొట్ట పోసుకుంటున్న వారి సంఖ్య ప్రతి ఏడాది ప్రపంచవ్యాప్తంగా పెరుగుతోంది. పెట్రోలియం ఉప ఉత్పత్తియైన దీని నుండి కార్పొరేట్లు పోగుచేసుకునే లాభాల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో



ఒట్టావాలో గత వారం ప్లాస్టిక్ వినియోగంపై జరిగిన అంతర్జాతీయ సదస్సు విఫలమ వ్వడానికి ఇవన్నీ కారణాలే! 192 దేశాలకు చెందిన ప్రతినిధులు వారం రోజుల పాటు సమావేశమై సుదీర్ఘంగా జరిపిన చర్చల్లో ప్లాస్టిక్ నిషేధం గురించి కాదు కదా, ఉత్పత్తులపై పరిమితంగా ఆంక్షలు విధించే విషయంలోనూ ఏకాభిప్రాయం కుదరలేదు. చివరిరోజు సమావేశాన్ని అర్ధరాత్రి వరకు పొడిగించినా ఫలితం శూన్యం. ప్లాస్టిక్ మానవాళికి ప్రమాదకరంగా మారిందని, భూ తాపం పెరగడానికి ప్లాస్టిక్ కూడా కారణ మవుతోందనే అంశాలపై అత్యధిక దేశాలు ఏకాభిప్రాయానికి రావడమే ఈ సమావేశంలో లభించిన కొంత ఊరట! దీనినే చర్చల్లో స్వల్ప పురోగతిగా ఐక్యరాజ్యసమితి చెబుతోంది.

ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించడం, దాని వినియోగాన్ని పూర్తి స్థాయిలో నిలిపివేయడానికి కాల వ్యవధిని నిర్ణయించడం లక్ష్యాలుగా 2022లో ఈ చర్చల ప్రక్రియ ప్రారంభమైంది. ఆ పరంపరలో నాల్గవ విడత చర్చలు ఒట్టావాలో జరిగాయి. ఈ ఏడాది చివరికల్లా ఈ మేరకు ఒక ఒప్పందానికి ప్రపంచ దేశాలు రావాల్సి ఉంది.

ధనిక దేశాలు, పెట్రోలియం ఉత్పత్తి చేసే దేశాలు వాతావరణ చర్చల తరహాలోనే ప్లాస్టిక్ చర్చల్లోనూ పురోగతికి మోకాలడ్డుతున్నాయి. పూర్తిస్థాయిలో వినియోగాన్ని నిలిపివేసే సంగతి అటుంచితే, ఉత్పత్తులపై స్వల్ప స్థాయిలో పరిమితులు విధించాలన్న ప్రతిపాదనలను సైతం ఆ దేశాలు తిరస్కరించాయి. ఈ తరహా చర్చల్లో చక్రం తిప్పే కార్పొరేట్ సంస్థలదీ ఇదే వైఖరి! దీంతో ఎన్ని రోజులు కొనసాగినా చర్చల్లో పురోగతి లేని స్థితి నెలకొంది. ప్లాస్టిక్ వ్యర్థాలు, వాటి నిర్వహణ, పారదర్శకత, ట్రాకింగ్, పర్యవేక్షణ, లేబిలింగ్, నాన్ ప్లాస్టిక్ ప్రత్యామ్నాయాలు, పాలిమర్లు, వాటి ఉత్పత్తుల వ్యాపారం, ప్రమాదకరం కాని రీతిలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, సముద్ర పర్యావరణంపై ప్లాస్టిక్ ప్రభావం తదితర అంశాలను చర్చించడానికి కూడా ధనిక, పెట్రోలియం ఉత్పత్తి దేశాలు ఒట్టావా సదస్సులో సిద్ధపడలేదని సమాచారం. దీంతో నూరుశాతం విఫల సదస్సు అన్న ముద్ర నుండి బయట పడటానికి హడావిడిగా ఇరాక్ చేసిన ఒక ప్రతిపాదనను సభ్యదేశాలు ఆమోదించాయి. ఈ ప్రతిపాదన ప్రకారం సమావేశం ఒక నిపుణుల కమిటీని నియమిస్తుంది. ఆ నిపుణుల కమిటీ ప్లాస్టిక్ ఉత్పత్తుల్లో ఆందోళన కలిగించే రసాయనాలను గుర్తించడంతో పాటు, పునర్వినియోగానికి వీలయ్యే ఉత్పత్తుల ప్రమాణాలను నిర్ధారిస్తూ నివేదికను తయారు చేస్తుందని పేర్కొన్నారు. బ్రెజిల్ కూడా ఇదే విధమైన కమిటీని ప్రతిపాదించింది. ఈ తరహా కమిటీలు కంటితుడుపు చర్యలు తప్ప మరొకటి కాదు. ఈ సమావేశంలో భారతదేశం ప్రాథమిక ప్లాస్టిక్ పాలిమర్లు, వర్జిన్ ప్లాస్టిక్‌లపై విధించే నిషేధం, నియంత్రణలను వ్యతిరేకిస్తామని ప్రకటించింది. రసాయనాలకు సంబంధించిన నిబంధనలు శాస్త్రబద్ధంగా, పారదర్శకంగా ఉండాలని వాదించింది.

మన దేశంలో 2019 నాటి గణాంకాల ప్రకారం 40 లక్షల మందికి ప్లాస్టిక్ పరిశ్రమ ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తోంది. 2023 సంవత్సరాంతానికి ఈ సంఖ్య రెట్టింపై ఉంటుందని అంచనా! పరోక్షంగా కోట్లాదిమంది ఆధారపడి ఉన్నారు. వీరందరికి ప్రత్యామ్నాయం చూపాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. స్థిరమైన, సమర్థవంతమైన ప్లాస్టిక్ ఉత్పత్తులను తయారు చేయడం, సరైన రీసైక్లింగ్ విధానాలను అమలు చేయడం ద్వారా పర్యావరణాన్ని కాపాడటం తక్షణం ప్రభుత్వాలు చేయాల్సిన కర్తవ్యాలు. ఈ పనులు చేస్తూనే ప్లాస్టిక్ భూతాన్ని సమూలంగా నిర్మూలించేందుకు అవసరమైన పరిశోధనలు సాగించాలి.

# అదరగొట్టిన ఎస్‌బిఐ

## మార్చి త్రైమాసికంలో రూ.20,698 కోట్ల లాభాలు

## తగ్గిన మొండి బాకీలు

న్యూఢిల్లీ :

దిగ్గజ ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు ఎస్‌బిఐ, పిఎన్‌బిలు బంఫర్ ఫలితాలను ప్రకటించాయి. గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) 24 శాతం వృద్ధితో రూ.20,698.35 కోట్ల నికర లాభాలు సాధించింది. అధిక నికర వడ్డీ ఆదాయం, మొండి బాకీలు తగ్గడంతో మెరుగైన ఫలితాలు నమోదు చేసింది. 2022-23 ఇదే క్యూ4లో రూ.16,694.5 కోట్ల లాభాలు ఆర్జించింది. 2023 డిసెంబర్ త్రైమాసికంలోని రూ.9,163.93కోట్ల లాభాలతో పోల్చితే గడిచిన క్యూ4లో 125 శాతం వృద్ధిని కనబర్చింది. 202324 మొత్తం ఆర్థిక సంవత్సరంలో ఎస్‌బిఐ నికర లాభాలు 21.59 శాతం పెరిగి రూ.61,077 కోట్లుగా నమోదయ్యాయి. గడిచిన క్యూ4లో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 3 శాతం పెరిగి రూ.41,656 కోట్లుగా ప్రకటించింది.

### డివిడెండ్..

2024 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి గాను ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ.13.70 డివిడెండ్‌ను అందించడానికి ఎస్‌బిఐ బోర్డు ఆమోదం తెలిపింది. మే 22 వరకు స్టాక్స్ కలిగి న వాటాదారులకు జూన్ 5న చెల్లింపులు చేయనుంది. గడిచిన మార్చి త్రైమాసికంలో మొండి బాకీల కోసం రూ.1,609.78 కోట్ల కేటాయింపులు చేసింది. ఏడాది క్రితం ఇదే త్రైమాసికంలో రూ.3,315.7 కోట్ల కేటాయింపులు జరిపింది. క్రితం క్యూ4 ముగింపు నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు (జిఎన్‌పిఎ)లు రూ.2.24 శాతానికి తగ్గాయి. గతేడాది మార్చి ముగింపు నాటికి 2.78శాతంగా జిఎన్‌పిఎ నమోదయ్యింది. నికర నిరర్థక ఆస్తులు 0.67 శాతం నుంచి 0.57 శాతానికి పరిమితమయ్యాయి.

### పెరిగిన రుణ, డిపాజిట్లు..

ఏడాదికేడాదితో పోల్చితే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రుణాల జారీ 15.24 శాతం పెరిగి రూ.37.67 లక్షల కోట్లకు చేరాయి. దేశీయ అడ్వాన్స్‌ల్లో 16.26 శాతం వృద్ధి చోటు చేసుకుంది. రిటైల్ పర్సనల్ అడ్వాన్స్‌లు, కార్పొరేట్ రుణాల్లో వరుసగా 14.68 శాతం, 16.17 శాతం పెరుగుదల నమోదయ్యింది. మొత్తం డిపాజిట్లు 11.13 శాతం వృద్ధితో రూ.49.16 లక్షల కోట్లకు చేరాయి. గురువారం బిఎస్ఇలో ఎస్‌బిఐ షేర్ 1.14 శాతం పెరిగి రూ.819.65 వద్ద ముగిసింది.




# కొనసాగిన ఎయిరిండియా ఉద్యోగుల ఆందోళన




న్యూఢిల్లీ :

ఎయిరిండియా ఉద్యోగుల అనుహ్య సమ్మెతో ఆ సంస్థ విమానాల రద్దు కొనసాగుతోంది. ఉద్యోగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సంస్థకు చెందిన సిబ్బంది మూకుమ్మడిగా అనారోగ్య సెలవు తీసుకున్న విషయం తెలిసిందే. గురువారం కూడా 85 విమాన సేవలను రద్దు చేశామని ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ తెలిపింది. ప్రయాణికులకు సాధ్యమైనంత వరకు అసౌకర్యాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపింది. కొన్ని రూట్లలో 283 విమానాలను నడిపించామన్నారు. కాగా.. ప్రయాణికులు విమానాశ్రయానికి బయలుదేరే ముందు ఒకసారి విమానాలు అందుబాటులో ఉన్నాయో.. లేదో తెలుసుకుని బయలుదేరాలని సూచించింది. పలువురు సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటున్నట్లు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ పేర్కొంది.

# పిఎన్‌బి లాభాలు మూడింతలు

## క్యూ4లో రూ.3,010 కోట్ల ఆర్జన

న్యూఢిల్లీ :

ప్రభుత్వ రంగంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో రూ.3.010 కోట్ల నికర లాభాలు సాధించింది. 2022-23 ఇదే క్యూ4లో రూ.1,159 కోట్ల లాభాలు నమోదు చేసింది. గడిచిన త్రైమాసికంలో బ్యాంక్ కీలక ఆదాయం పెరగడం, మొండి బాకీలు తగ్గడం లాభాల్లో భారీ పెరుగుదలకు దోహదం చేశాయి. క్రితం క్యూ4లో పిఎన్‌బి మొత్తం ఆదాయం రూ.32,361 కోట్లకు చేరింది. ఇంతక్రితం ఏడాది ఇదే సమయంలో రూ.27,269 కోట్ల ఆదాయం ఆర్జించింది. 2024 మార్చి 31 నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 5.73 శాతానికి తగ్గాయి. 2023 మార్చి ముగింపు నాటికి ఏకంగా 8.74 శాతం జిఎన్‌పిఎలతో ఒత్తిడిలో ఉంది. కాగా.. నికర నిరర్థక ఆస్తులు 2.72 శాతం నుంచి 0.73 శాతానికి పరిమితమయ్యాయి. 2023-24లో బ్యాంక్ మొత్తం నికర లాభాలు మూడు రెట్లు పెరిగి రూ.8,245 కోట్లుగా నమోదయ్యాయి. ఇంతక్రితం 2022-23లో రూ.2,507 కోట్ల లాభాలు గడించింది.

www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

బిజినెస్..

# మూడో రోజూ పేటియం షేర్ల పతనం




ముంబయి :

వరుసగా మూడో రోజూ పేటియం షేర్లు ఆల్‌టైం కనిష్ట స్థాయిని తాకాయి. బుధవారం బిఎస్ఇలో పేటియం షేర్ 5 శాతం పతనమై రూ.317.15 వద్ద ముగిసింది. దీంతో మధ్యాహ్నం పేటియం షేర్‌ను ఫ్రీజ్ చేశారు. కంపెనీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా పేటియం ప్రెసిడెంట్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ భావిష్ గుప్తా రాజీనామా చేయడంతో వరుసగా మూడో రోజూ పేటియం షేర్ లోయర్ సర్క్యూట్‌ను తాకింది. పేటియం పేమెంట్ బ్యాంక్‌పై ఆర్‌బిఐ చర్యలకు దిగినప్పటి నుంచి ఆ కంపెనీ షేరు తీవ్ర పతనాన్ని చవి చూస్తోంది.

# లక్నో ప్లాంట్‌లో 9 లక్షల యూనిట్ల తయారీ- టాటా మోటార్స్ వెల్లడి

లక్నో :

దేశంలోనే అతిపెద్ద వాణిజ్య వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్ తన అత్యాధునిక లక్నో ఫెసిలిటీ నుండి 9లక్షల యూనిట్లను తయారు చేసి.. నూతన మైలురాయిని నమోదు చేసినట్లు తెలిపింది. 600 ఎకరాల విస్తీర్ణంలోని ఈ లక్నో ప్లాంట్‌ను 1992లో ఏర్పాటు చేసింది. ఇక్కడ తేలికపాటి, మధ్యతరహా, మధ్యస్థ, భారీ వాణిజ్య వాహనాలు, అలాగే ఎలక్ట్రిక్, ఫ్యూయల్ సెల్ ఎలక్ట్రిక్ బస్సులతో సహా అనేక రకాల కార్గో, ప్రయాణీకుల వాణిజ్య వాహనాలను ఉత్పత్తి చేస్తోంది.

# కాంగ్రెస్‌తోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం

## మాజీ ఎమ్మెల్సీలు మోహన్ రెడ్డి, రవీందర్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని మాజీ ఎమ్మెల్సీలు బి.మోహన్ రెడ్డి, పూల రవీందర్ లు అన్నారు. శుక్రవారం స్థానిక రఘువీర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నల్గొండ, భువనగిరి పార్లమెంటు నియోజవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కుందూరు రఘువీర్‌రెడ్డి, చామల కిరణ్ కుమార్‌రెడ్డిలకు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఉపాధ్యాయుల సర్వీసులు ఏర్పాటు చేసి ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ



చేయాలని, విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని చెప్పారు. పెండింగ్లో ఉన్నంత 4 డిఏలలో రెండు డిఏలు చెల్లించేందుకు ప్రభుత్వ అంగీకరించిందని తెలిపారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు ఒకటో తేదీన జీతాలు ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. భాషా పండితులు పీఈటీల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు. పి ఆర్ సి లో 50% ఫిట్మెంట్ ఇవ్వాలని కోరారు ఉద్యోగ, ఉపాధ్యాయు, పెన్షనర్ల హెల్త్ కార్డులు పనిచేయడం లేదని కేవలం రెండు లక్షల రూపాయల వరకే పరిమితం చేశారని అది కూడా అమలు కావడం లేదని చెప్పారు హెల్త్ కార్డులు అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. టెట్ తో సంబంధం లేకుండా పదోన్నతులు కల్పించాలన్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వం సహకారంతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. 13న జరిగే పోలింగ్లో హస్త%శీ% గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సమావేశంలో పిఆర్టియు రాష్ట్ర మాజీ అధ్యక్షులు పి.వెంకట్ రెడ్డి అసోసియేట్ మాజీ అధ్యక్షులు రత్నాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ కు గుండెకాయ తెలంగాణ... .... జనగామ ఎమ్మెల్యే పల్లా రాజశేఖర్ రెడ్డి



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

కల్వకుంట్ల చంద్రశేఖర రావు పార్టీ బి ఆర్ ఎస్ పది సంవత్సరాలుగా కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణకు బి ఆర్ ఎస్ కు తెలంగాణ గుండెకాయ అని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం బచ్చన్నపేట మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద భువనగిరి పార్లమెంటు అభ్యర్థి క్యమ మల్లేశం గెలుపు కోసం నిర్వహించినట్లు ఎన్నికల ప్రచార లో భాగంగా మాట్లాడుతూ తెలంగాణ తెచ్చుకున్న మనం.సాగునీరు తాగునీరు.రైతుబంధు.దళిత బంధు.ఉచిత కరెంటు.డబుల్ బెడ్ రూమ్.కెసిఆర్ కిట్టు.మిషన్ భగీరథ. ఇలాంటి ఎన్నో పథకాలు చేపట్టామని. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలకు దూరమయ్యామని వారన్నారు. మళ్లీ సంక్షేమం కావాలంటే భువనగిరి పార్లమెంటు అభ్యర్థి క్యమ మల్లేషమును అత్యధిక మెజార్టీ తొ గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచులు. మాజీ ఎంపీటీసీలు. నాయకులు. కార్యకర్తలు. అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధిని ప్రజలకు వివరించాలి : ఎమ్మెల్యే...

**మేడ్చల్, అక్షిత బ్యూరో:**





బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే అన్నారు.మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గారికి మద్దతుగా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలను సమాయత్తం చేస్తూ శుక్రవారం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో దుందిగల్ మున్సిపాలిటీకి చెందిన మల్లంపేట్, భౌరంపేట్ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి మే 13 పోలింగ్ రోజు పోలింగ్ బూత్ లలో తీసుకోవలసిన చర్యలను బూత్ ఇన్చార్జులు, ఏజెంట్లకు వివరించారు. అనంతరం గాగిల్లాపూర్, దుండిగల్ గ్రామాలలో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బహదూర్ పల్లి, డి పోచంపల్లి వార్డు కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# రేపటితో ముగియనున్న ప్రచారం..ఓట్ల వేటలో ప్రధాన పార్టీలు

**అక్షిత న్యూస్ మాడుగులపల్లి:**



పార్లమెంట్ ఎన్నికల ప్రచారం సమరం (2024) తుది దశకు చేరుకుంది. ఈనెల 11వ తేదీతో ప్రచారం ముగియనుంది. ప్రజారానికి ఇంకా కొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉండటంతో అభ్యర్థులు 'సమయం లేదు మిత్రమా' అంటూ శ్రేణులను ఓటర్ల చెంతకు పరుగులు పెట్టిస్తున్నారు. పాంప్లెట్లు, న్యూస్ పేపర్లు,బ్రోచర్లు వంటి ప్రచారాలతో పాటు, సోషల్ మీడియా డిజిటల్ మీడియాని విస్తృతంగా ప్రచారానికి వినియోగిస్తున్నారు. డిజిటల్ స్క్రీన్ లతో వాహనాలు ఏర్పాటు చేసి ప్రచారం చేస్తున్నారు. ఐ వి ఆర్ ఎఫ్ కాల్స్ ద్వారా ప్రచారం చేస్తున్నారు. నాయకులు తమవంతు ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ ఆఖరి ఓటును కూడా తమకే వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఉపాధి నిమిత్తం వివిధ ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్ల వివరాలను ఇప్పటికే సేకరించిన నాయకులు వారిని రప్పించి ఓటు బలాన్ని పెంచుకోవాలని భావిస్తున్నారు. ఇప్పటికే గ్రామానికి ఇద్దరు చొప్పున బాధ్యులను నియమించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పడిన ఓట్ల ఆధారంగా, ఆయా ప్రాంతాలపై ప్రధాన పార్టీలు ప్రత్యేక దృష్టి సారించాయి. ఓటర్లు ఎక్కడుంటే అక్కడికే వెళ్లి ఒక్కో ఓటరుకు ప్రత్యేకంగా సమయమిచ్చి తమవైపు తిప్పుకునే విధంగా చేయాలని గ్రామస్థాయి నేతలను ఆదేశిస్తున్నారు.

# నాంపల్లి జెడ్పీటీసీ ఏవీ రెడ్డి సమక్షంలో బీజేపి బిఆర్ఎస్ వీడి భారీగా కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలు

నాంపల్లి, అక్షిత న్యూస్:

భువనగిరిపార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా నాంపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో గానుగువల్లి పస్నూర్ చల్లవానికుంట గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు శుక్రవారం స్థానిక జెడ్పీటీసీ ఎలుగోటీ వెంకటేశ్వర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ ఏవీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోటే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ ఆర్ గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు. అనంతరం గడపగడపకు ప్రచారం నిర్వహించిచెయ్యి గుర్తుకు ఓటు వేసి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, నాంపల్లి వైసీపీ పానగంటి ఈ రజనీ వెంకన్న గౌడ్, జిల్లా నాయకులు,ఏరెడ్ల రఘుపతి రెడ్డి మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, నాంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు శీలం జగన్మోహన్ రెడ్డి,పెద్దిరెడ్డి సంజీవరెడ్డి రాజు, కుంభం కృష్ణారెడ్డి, పి ఏ ఎస్ సి చైర్మన్ నర్సిరెడ్డి, గెలవాల్ రెడ్డి,వడ్త్యా మంగ్లా రమేష్ నాయక్, చందు నాయక్, వడ్త్యా రజిందర్ నాయక్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆ మూడు రోజులు వైన్స్ బంద్

**అక్షిత న్యూస్ మాడుగులపల్లి:**



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ తాజాగా కీలక ఆదేశాలు జారీ చేసింది. మద్యం దుకాణాలను రెండు రోజుల పాటు మూసివేయాలని సూచించింది. మే 11వ తేదీ సాయంత్రం ఆరు గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం వరకు వైన్ షాపులు మూతబడనున్నాయి. ఈ రెండు రోజులను డ్రై డేగా ప్రకటించారు. మరోవైపు ఎన్నికల ఫలితాలు వెలువడే జూన్ 4న కూడా మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి.

# వెంకట్రామిరెడ్డి గెలుపు ఖాయం రోడ్ షోక్ కు తరలిన వెళ్లిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**చిన్నకోడూర్ , మే 10**

**అక్షిత న్యూస్ :**



మండల పరిధి రాముని పట్ల బిఆర్ఎస్ పార్టీ నాయకులు రోడ్ షోక్ కు బయలుదేరారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బొల్లం చంద్ర%శీ% మాట్లాడుతూ లక్ష మెజార్టీతో వెంకట్రామ్ రెడ్డి ని గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరూ ఏకమై ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కే శ్రీనివాస్, పోచయ్య, మాణిక్యం రాజు, కనకయ్య ,చంద్రం, నరసింహులు ,పెద్ద లక్ష్మణ్, నరసయ్య, యేసు రత్నం, మాణిక్యం, రాజు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రికులకు ఘన వీడ్కోలు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ డివిజన్ నుండి హజ్-2024 యాత్రికులు. పవిత్ర మక్కా, మదినాలకు వెళ్తున్న సందర్భంగా శుక్రవారం పట్టణంలోని అరాఫత్ మస్జిద్ లో మిర్యాలగూడ హజ్ సొసైటీ ఆధ్వర్యంలో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. హజ్ యాత్రికులకు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. హజ్ యాత్రికులు ముఫ్తీ మొహమ్మద్ రియాజ్, ముఫ్తీ మొహమ్మద్ ఇమ్రాన్ మజహరి, జానీ భాయ్, ఖమ్రుద్దీన్, షరీఫ్ బాయ్, ఏఎస్ఐ షరీఫ్, మొహమ్మద్ అఫ్సర్ పాషా, ఖాజా నజీముద్దీన్,ముఫ్తీ రియాజ్, ఎస్కె ఖాసీం, మహమ్మద్ మాజీద్ అలీ, ఎస్కె నియమతుల్లా, ఎస్కే బషీర్, ఖాదర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సొసైటీ డివిజన్ కార్యదర్శి అర్షద్ ఖాన్, సభ్యులు మహ్మద్ ఇస్మాయిల్, ఎండీ. వాజిద్, సీనియర్ జర్నలిస్ట్ ఖాజా హామీదుద్దీన్ పాల్గొన్నారు. అదేవిధంగా మస్జిద్ లతీఫియా మస్జిద్ కమిటీ అధ్యక్షుడు ఎంఎ. మతిన్, ఉపాధ్యక్షుడు షేక్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి మోహ్సిన్ లు హజ్ యాత్రికులను సన్మానించారు. మస్జిద్ సరాయే మీరాలంలో మస్జిద్ ముసల్లీలు ఎండీ. అస్లం, ఎండీఆరిఫ్, ఆసిఫ్, జహంగీర్, ఎండీ.నాహిద్ ల ఆధ్వర్యంలో హజ్ యాత్రకు వెళ్తున్న ప్రముఖ వ్యాపారి ఎండీ. మాజిద్ అలీని ఘనంగా సన్మానించారు.

# చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజారిటీతో గెలవడం కాయం...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొడవటూర్ గ్రామంలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకు కి మద్దతుగా నాగపూరి కిరణ్ కుమార్ ఇంటిటి ప్రచారం నిర్వహించారు. ప్రచారం లో భాగంగా మాట్లాడిన నాగపురి కిరణ్ కుమార్ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి ఓటు వేసి అత్యధిక మెజారిటితో గెలిపించాలనికోరగా ప్రజల నుండిఅనూహ్య స్పందన వస్తుందని కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజారిటీ గెలుపు ఖాయంగా కనిపిస్తుందన్నారు . ఈ కార్ర్యమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మల్లం శ్రీనివాస్ గౌడ్, ఎంపిటిసి నీలం రమేష్, మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, సీనియర్ నాయకులు యాదగిరి రెడ్డి, రామయ్య రాతూరి, బుచ్చిరెడ్డి వెంకటరెడ్డి, . కర్ణాకర్, బుచ్చన్న నరేష్, శ్రీశైలం, మేక రవి, సిద్దులు సిహెచ్ సిద్దులు, డి .లక్ష్మయ్య ఎం సిద్ధులు, ఆరూరి సిద్దులు, కృష్ణ ,చిరంజీవి, రెడ్డి, మహేష్ రెడ్డి, విష్ణు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ప్రజలకు అర్ధమైంది

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**



కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని, బిఆర్ఎస్ పాలనకు ప్రస్తుత పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గుర్తించారని మాజీ మంత్రి ,సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలోని టేకుమట్ల గ్రామంలో నల్లగొండ బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించిన జగదీష్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భువనగిరి, నలగొండ పార్లమెంట్ స్థానాల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు ఖాయం అయిందన్నారు. ప్రచారంలో మాకు వస్తున్న అపూర్వ ప్రజాస్పందనే దీనికి నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటమి ఖాయం అన్నారు . తమ ఓటమి ఖాయం అయిందనే పోలీసులను ఉపయోగించి బిఆర్ఎస్ శ్రేణులను భయపెడుతున్నారని, జానారెడ్డి , ఉత్తమ్, కోమటిరెడ్డి బ్రదర్స్ తో పాటు ఇతర కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నేతల ఇళ్లకు వెళ్లి బెదిరించడం దుర్మార్గం అన్నారు. కాంగ్రెస్ నాలుగు నెలల పాలనలోనే తమ నరకం చూసామని ప్రజలే మాకు స్వయంగా చెబుతున్నారని అన్నారు. మే 13వ తేదీన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజలంతా కంకణ బద్ధులై ఉన్నారని అన్నారు. గడచిన నాలుగేళ్లలో ధాన్యం దిగుబడిలో దేశంలోనే నెంబర్ వన్ గా ఉన్న నల్గొండ జిల్లా ఈసారి ఎందుకు వెనుకబడిందని ప్రశ్నించారు? దీనికి కారకులు ఎవరైనా విషయాన్ని రైతులు గ్రహించారని అన్నారు. మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వ, తెలంగాణ జలాలను తమిళనాడుకు తరలించాలని బిజెపి వేస్తున్న ఎత్తుగడలను చిత్తుచేసి వారి మెడలు వంచే సత్తా కెసిఆర్ కి మాత్రమే ఉందని ప్రజలు గుర్తించారన్నారు. రైతుబంధు పేరుతో కాంగ్రెస్ పార్టీ ఆడితున్న నాటకాలను రైతాంగం గ్రహించారని ఎన్నికల్లో రైతుల ఆగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం గురికాక తప్పదని అన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు రైతులు, ఉద్యోగులు, పెన్షనర్లు, సబ్బండ వర్గాలు కెసిఆర్ తోనే ఉన్నాయని అన్నారు.

# రెండుసార్లు మోడీ గెలిచి ఆస్తులన్నీ అమ్మిండు

**చిన్నకోడూరు మే 10 అక్షిత న్యూస్ :**

భయపడితే భయ పెడతారని తిరగబడితే వెను తిరుగుతారని హరీష్ రావు భయభ్రాంతుల నుండి సిద్దిపేట ప్రజలకు విముక్తి కలిగిందని దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో పాల్గొని మాట్లాడారు. ప్రాజెక్టులో అంతులేకుండా డబ్బులు దోచుకున్నారు అని అన్నారు. ఏ జన్మలో చేసిన పాపం ఆ జన్మలోనే తగులుతుందని, కేసీఆర్ చేసిన పాపానికి తన కూతురు జైలు పాలు అయిందన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ 10 సంవత్సరాల పాలనలో ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు పరం చేసి ప్రజల మీద విపరీతమైన భారాన్ని మోపాడు అన్నారు. మరోసారి అధికారంలోకి వస్తే మనల్ని కూడా అమ్మడానికి వెనుకాడాడని ఆమె ఎద్దేవా చేశారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని



నరేంద్ర మోడీ నిర్వీర్యం చేయాలని చూస్తున్నాడన్నారు. ఎన్ని దుష్టశక్తులు కుట్రలు చేసిన రాజ్యాంగాన్ని రద్దు చేసే అధికారం ఎవరికీ లేదన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ కులగణన చేపడతామన్నారు. బీసీలు పూర్తిస్థాయిలో లబ్ధి పొందుతారు అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటేస్తే ఒరిగేది ఏమీ లేదన్నారు. సొంత పార్టీపై నమ్మకం లేకనే హరీష్ రావు కాంగ్రెస్ కు ఓటేయమని చెప్పుతున్నాడని, ఆయన మాటకు విలువిచ్చి మీరంతా కాంగ్రెస్ కు ఓటేయాలని ప్రజలను ప్రజలను కోరారు. బీఆర్ఎస్ గెలిచిన సీట్లను బిజెపికి తాకట్టు పెట్టి తన కూతుర్ని విడిపించుకోవడానికి కేసీఆర్ ప్రయత్నం చేస్తున్నాడన్నారు. చేతి గుర్తుపై ఓటు వేసి నీలము మధును భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు. నీలం మధు మాట్లాడుతూ సిద్దిపేటలో తనకు భారీ మెజార్టీ ఇచ్చి గెలిపించాలని ప్రజలను కోరారు. మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన తనను ఆశీర్వదించి పార్లమెంటుకు పంపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ, డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు, మండల అధ్యక్షుడు మీసం మహేందర్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు బంక చిరంజీవి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి కనకరాజు, బత్తిని గణేష్, మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్. అజ్జు యాదవ్ ఎస్సీ సెల్ మండల కార్యదర్శి నముండ్ల వినోద్ , మండల, గ్రామ, స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రైవేట్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ తీన్మార్ మల్లన్నకు మద్దతు

## -జాతీయ అధ్యక్షులు నరాల సత్యనారాయణ

ఖమ్మం/ అక్షిత బ్యూరో :



తెలంగాణ ప్రైవేట్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ వాది ప్రజాస్వామ్యవాది తెలంగాణ ప్రజల ముద్దుబిడ్డ వెనకబడిన బీసీ కులానికి చెందిన తీన్మార్ మల్లన్నకు తెలంగాణ ప్రైవేట్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ పూర్తిస్థాయి మద్దతును తెలియజేస్తుందనిజాతీయ అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలిపారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ అవినీతిని వెలికి తీస్తూ నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజా ఉద్యమంలో తెలంగాణ ఉద్యమంలో అలుపెరగని పోరాట యోధుడిగా మల్లన్న సేవలు అనర్వచనీయం అని తెలియజేశారు. క్యూ న్యూస్ ద్వారా పేదలకు నిరుపేదలకు మధ్యతరగతి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల ఎడల గళం ఎత్తుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ నిలువెత్తు పోరాటం చేసిన నిజాయితీపరుడు మల్లన్నని నరాల సత్యనారాయణ తెలియజేశారు. ఈరోజు రాజకీయ పార్టీలకతీతంగా ప్రైవేటు టీచర్లు నిరుద్యోగ గ్రాడ్యుయేట్లు తెలంగా ణ ప్రైవేట్ లెక్చరర్లు పూర్తిస్థాయిలో మద్దతు ఇచ్చి మల్లన్నను గెలిపించాలన్నారు. ప్రజా సమస్యల మీద పోరాటం చేస్తుంటే జైలు పాలు చేసి ఉద్యమ పిడికిలిని వినాశనం చేయాలని చూసినా గత ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తీన్మార్ మల్లన్నని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జాతీయ అధ్యక్షులు నరాల సత్యనారాయణ పిలుపునిచ్చారు.

# రఘు రెడ్డి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం



అక్షిత న్యూస్ మాడుగులపల్లి:

ఇండియా కూటమి బలపర్చిన కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ శుక్రవారం నాడు మాడ్గులపల్లి మండలంలోని ఆగామోత్కూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బీఎల్ఆర్ బ్రదర్స్ మరియు సీపీఎం పార్టీ మిత్రపక్షాల ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పదేండ్ల కాలంలో చేసింది ఏమీలేదని విపరీతంగా ధరలు పెంచిందని తెలిపారు. కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు న్యాయం చేకూరుతుందని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీని అందించడం ఖాయం ...



, శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:

చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురిస్తామని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ,మీతో నడుస్తామని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు నేమూరి రాములు గౌడ్ నేతృత్వంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ లో చేరిన కొండాపూర్ డివిజన్ మహిళ నాయకురాళ్లు.రాణి, సావిత్రి, లక్ష్మి, రేవతి మరియు మహిళా నాయకులు వారికి కండువా కప్పి కాంగ్రెస్ శేరిలింగంపల్లి కాంగ్రెస్ ల ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదం ఈసారి బలంగా ఉందని, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధిస్తుందని అన్నారు, ఎంపీ గెలుస్తే మరింత అభివృద్ధి చేసుకొనే అవకాశం ఉందని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిటీకి అనుకోని ఉన్న శేరిలింగంపల్లి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని,ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తామని అన్నారు,అందుకు కార్యకర్తలు సిఫాయిల్లా పనిచేయాలని కోరారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీని అందించడం ఖాయమని పేర్కొన్నారు,కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన కార్యకర్తలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జంగం గౌడ్, సంజయ్ కుమార్, మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేజ్రీవాల్ కు మధ్యంతర బెయిల్ పట్ల హర్షం -ఆమ్ఆద్మీ పార్టీ ఖమ్మం జిల్లా

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

ఆమ్ఆద్మీపార్టీ జాతీయ నేత డిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు సుప్రీం కోర్టు మద్యాంతర బెయిల్ మంజూరు చేయడంపట్ల ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణా కోర్ కమిటీ సభ్యులు నల్లమోతు తిరుమల రావు ఆమ్ఆద్మీ పార్టీ ఖమ్మం జిల్లా అద్యక్ష కార్యదర్శులు స్వర్ణ సుబ్బారావు గంధం పుల్లయ్య లు ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో ఆదర్శాలు నెలకొల్పిన కేజ్రీవాల్ పట్ల మోదీ అనుసరించిన అబద్దాల కేసులు మోడీ అవినీతి ని జాతీయ పార్టీ నేతగా బయటపెట్టే అవకాశం కేజ్రీవాల్ కు వచ్చింది. గతపదేళ్ళుగా అబద్దాల పునాదుల పై రాజకీయ బ్రతుకు వెళ్ళ దీస్తున్న మోడీకి ఇంకా నిద్రలేని రోజు లే గడపాల్సి వస్తుందన్నారు. సామాన్యుల ముఖ్యమంత్రి గా కేజ్రీవాల్ పార్లమెంటు సాదారణ ఎన్నికల్లో డిల్లీ పంజాబ్ హర్యానా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ప్రచారం చేసి ఇండియా కూటమి కి కేజ్రీవాల్ అదనపు బలం కావడం జరుగుతుందన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రజాస్వామ్య వ్యవస్థకు కాస్తా ఊపిరి ఊదినట్లుగా ఉందన్నారు. సుప్రీం కోర్టు తీర్పు పట్ల ఆమ్ఆద్మీ పార్టీ ఖమ్మం జిల్లా తరపున హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు.

# పాలకుర్తిలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్

వరంగల్, అక్షిత బ్యూరో:

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వ హించడంలో భాగంగా స్థానిక పోలీసులతోపాటు పాలకుర్తి పోలీసుల ఆధ్వర్యంలో పాలకుర్తి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ కవాతు నిర్వహించారు . పాల్గొన్న ఈ కవాతు రాజీవ్ చౌక్ నుంచి ప్రారంభమైన కవాతు యం. పి. పి ప్రాధమిక పాఠశాల వరకు కొనసాగింది. ఈ సంద ర్భంగా వెస్ట్ జోన్ డీసీపీ సీతారాం మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, గ్రామీణ ప్రజల ఓట్ల శాతం పెంచడంతో పాటు ఎన్నికల వేళ శాంతి భద్రతలపై ప్రజలకు నమ్మకం కలిగించేందుకు ఈ పోలీస్ కవాతు నిర్వహించడం జరిగిందని డీసీపీ తెలిపారు. ఈ కవాతు లో ఎస్. ఎస్. బి సాయుధ పోలీస్ తో పాటు స్థానిక పోలీసులు పాల్గొన్నారు వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య, పాలకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి తో పాటు స్థానిక ఎస్. ఐలు పాల్గొన్నారు.





# నమ్మించి మోసం చేయడం కాంగ్రెస్‌కు వెన్నతో పెట్టిన విద్యే

## మనల్ని ఆగం చేసినోళ్లను నిలదీయాలే కానీ అవకాశం ఇవ్వొద్దు

## ప్రజల పక్షాన ప్రశ్నించే గుంతిక కంచర్ల కృష్ణారెడ్డి నిలబడుతడు

## ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ నాయకులు

అక్షిత న్యూస్ మాడుగుల పల్లి :







గత అసెంబ్లీ ఎన్నికల్లో మానిఫెస్టో లో ఆడబిడ్డలను మహాలక్ష్మి పథకం పేరుతో మోసం చేశారని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బాగంగా మాడుగుల పల్లి మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధి ప్రదేశాల్లో నల్గొండ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశంలో ఆడవాళ్లను మహాలక్ష్మిలా బావిస్తుంటామని, అలాంటి ఆడబిడ్డలను మహాలక్ష్మి పథకం ఆశ చూపించి ఓట్లు దండుకున్నారని అన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలకు రూపకల్పన చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి మాట తప్పారని, ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తే ఆ పార్టీకే ఓట్లు వేయాలని పథకాలు అమలు చేయకుండా ఆ పార్టీని ఆదరించవద్దని అన్నారు. ఆరు గ్యారెంటీ పథకాల్లో మొదటిది మహాలక్ష్మి పథకమని, అందులో మూడు పథకాలను చేర్చి ఆర్టీసీ బస్సు, ఉచిత గ్యాస్ సిలిండర్, ప్రతి మహిళకు నెలకు రూ.2500 ఇస్తామని ప్రకటించారని, అందులో కేవలం ఆర్టీసీ ఉచిత ప్రయాణం మాత్రమే అమలు చేసి రెంటిని గాలికి వదిలేశారని ఆయన అన్నారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి తిరుగుతూ ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో గ్యారెంటీ కార్డులపై సంతకాలు చేయించుకున్నారని, మరి అందులో ఎన్ని పథకాలు అమలు చేశారో ప్రజలు ఆడబిడ్డలు ఆలోచన చేయాలన్నారు. అంతేకాకుండా రైతుబంధు, రైతుభరోసా పెంచుతామని, మద్దతు ధరతో పాటు రూ.500లు బోనస్ ఇస్తామని, రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని హామీలు కురిపించిన కాంగ్రెస్సోళ్లు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పథకాలను అమలు చేయకుండా మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పథకాలతో ముందుకు వస్తున్నారని ఆయన అన్నారు. ప్రజలను నమ్మించి మాయమాటలతో అధికారంలోకి రావడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో విద్య అని ఆయన ఎద్దేవా చేశారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి ఇప్పటి వరకు పథకాలు అమలు చేయకుండా అనేక విధాలుగా ఆగం చేసినోళ్లను నిలదీయాలేకానీ మరోసారి అవకాశం ఇవ్వవద్దని అన్నారు. కాంగ్రెస్సోళ్ల మాటలు నమ్మితే ఇక భవిష్యత్ అంతా ఆగమే ఉంటుందని అన్నారు. ప్రభుత్వం సక్రమంగా పనిచేయాలంటే పథకాలు అమలు కావాలంటే ప్రతిపక్షం గట్టిగా ఉండాలని, ప్రజల పక్షాన పోరాటే బీఆర్ఎస్ పార్టీని ఆదరించాలని అన్నారు. ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకలా నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి ఉంటారని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి కంచర్ల కృష్ణారెడ్డి ను గెలిపించుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. బీఆర్ఎస పార్టీ అంటేనే ప్రజల పార్టీ అని, ప్రజల సంక్షేమంకోసం నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందని ఆయన ఈసందర్బంగా స్పష్టం చేశారు ఈ కార్యక్రమం కందిమల్ల నరేందర్ రెడ్డి, వెన్న శ్రవణ్ రెడ్డి, పుల్లెంల ఏడుకొండలు, స్టాలిన్, మల్లెపల్లి వెంకన్న, మాధవ రెడ్డి, సైదిరెడ్డి, నరసింహ చారి, నాగయ్య, బాలయ్య,రామకృష్ణ,సర్వయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ బిజెపిలను బొంద పెట్టాలి - కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలి

రాయపర్తి అక్షిత ప్రతినిధి

బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తామన్న వాళ్లే కనిపించడం లేదని అక్కడక్కడ బిజెపికి ఓటు వేస్తామని ఎవరైనా అన్నా వారిని కూడా మార్చి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కావ్య కు ఓటు వేయించాలని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు మండలంలోని ఏకే తండా సూర్య తండా సన్నూరు వెంకటేశ్వరపల్లి గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా, కడియం కావ్యకి ఓటు వెయ్యాలని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గ సత్తా చాటాలి లక్ష మెజారిటీ దిశగా మీరంతా పని చెయ్యాలి, డా, కడియం కావ్య గారికి అఖండ మెజారిటీ అందించి సీఎం రేవంత్ రెడ్డి కి బహుమతిగా అందిద్దాం. బిజెపి, బీఆర్ఎస్ పార్టీలను బొంద పెట్టాలి, రాష్ట్ర అభివృద్ధి మన కాంగ్రెస్ పార్టీ కే సాధ్యం, బిజెపి బీఆర్ఎస్ రహిత నియోజకవర్గం గా పాలకుర్తి నియోజకవర్గన్నీ తీర్చిదిద్దడమే మా ప్రధాన లక్ష్యం. రాజ్యాంగాన్ని రద్దు చేస్తామన్న బిజెపి పార్టీకి మీ ఓటు తో బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ సందర్భంగా యశస్విని రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు హామ్య నాయక్, మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పార్టీ ముఖ్యనాయకులు ఉల్లెంగుల నరసయ్య, సరికొండ కృష్ణారెడ్డి, విక్రమ్ రెడ్డి, ముద్ర బోయిన వెంకటేశ్వర్లు, మచ్చ నిలయ, కాంచనపల్లి వనజారాణి, యూత్ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీతోనే మహిళా సాధికారత సాధ్యం.మాజీ ఎమ్మెల్యే..

మేడ్చల్, అక్షిత బ్యూరో:



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కొంపల్లి పురపాలక పరది లో కె.వి.ఆర్ కన్వెన్షన్ లో పార్లమెంటు నారి నయా సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. మల్కాజ్గిరి పార్లమెంట్ నారీ న్యాయ సమ్మేళనంలో జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కలంబ మల్కాజ్గిరి పార్లమెంటు ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి తో కలిసి పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి సునీతా మహేందర్ రెడ్డి గెలుపుని కాంక్షిస్తూ శుక్రవారం. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కలంబ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తమిళ నాడు ఎంపీ ఎన్నికల అబ్జర్వర్ జ్యోతి మణి డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి జ్యోత్స్న శివారెడ్డి పున్నా రెడ్డి టిపిసిసి కోఆర్డినేటర్ బండ్రు శోభారాణి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు నిజాంపేట్ మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి కాంగ్రెస్ ముఖ్య నేతలు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా నేతలతో కలిసి పాల్గొన్నారు. మహిళా సాధికారత కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలంతా లబ్ది పొందుతున్నారని, రాహుల్ గాంధీ ప్రధాని అయితే ప్రతి మహిళకు ఏడాదికి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందుతుందని, కాంగ్రెస్ గ్యారంటీలే ప్రజల్ని సంక్షేమం వైపు నడిపిస్తాయని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. మల్కాజ్గిరి పార్లమెంటు లోని మహిళలంతా ఏకమై కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# కత్తి నేనే.. యుద్ధం నాతోనే!

అగ్ర హీరో విజయ్ దేవరకొండ గురువారం తన జన్మదినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కొత్త సినిమాలకు సంబంధించిన ప్రకటనలు వెలువడ్డాయి. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు నిర్మాతగా రవికిరణ్ కోలా దర్శకత్వంలో విజయ్ దేవరకొండ ఓ చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమా తెరకెక్కనుంది. గురువారం విజయ్ దేవరకొండకు బర్త్‌డే విషెస్ తెలియజేస్తూ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో విజయ్ దేవరకొండ కత్తిపట్టుకొని వయొలెంట్ మోడ్‌లో కనిపిస్తున్నారు. 'కత్తి నేనే.. నెత్తురు నాదే.. యుద్ధం నాతోనే' అనే క్యాప్షన్ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నది. గ్రామీణ నేపథ్యంలో యాక్షన్ అంశాలతో ఈ సినిమా రూపొందనుంది. ఇక మరో సినిమా వివరాల్లోకి వెళితే.. విజయ్ దేవరకొండ హీరోగా రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నది. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మాతలు.



# బంపర్ ఆఫర్ కొట్టేసింది

నేషనల్ క్రష్ రష్మిక మందన్న బంపర్ ఆఫర్ కొట్టేసింది. పుష్ప2, యానిమల్ సినిమాలతో పాన్ ఇండియా హీరోయిన్‌గా అవతరించిన ఈ అందాలబొమ్మ.. త్వరలో సల్మాన్‌ఖాన్‌తో జతకట్టనుంది. సల్మాన్‌తో మురుగదాస్ రూపొందిస్తున్న 'సికిందర్' సినిమాలో హీరోయిన్‌గా రష్మికను ఎంపిక చేసినట్టు మేకర్స్ గురువారం ప్రకటన విడుదల చేశారు. 'మా 'సికిందర్'లో సల్మాన్‌ఖాన్ జోడీగా నటించేందుకు రష్మికకు ఆహ్వానం పలుకుతున్నాం. ఈ జంట ఆన్‌స్క్రీన్ మ్యాజిక్ త్వరగా చూడాలని కోరుకుంటున్నాం. వచ్చే ఈద్ పండుగకి సల్మాన్, రష్మిక తెరపై సాక్షాత్కరిస్తారు.' అంటూ ప్రకటనలో పేర్కొన్నారు. దీనిపై తన ఇన్‌స్టాలో రష్మిక స్పందిస్తూ 'నా నెక్స్ట్ సినిమా అప్డేట్ చెప్పమని అభిమానులు తరచూ అడుగుతుంటారు. వారికోసం అద్భుతమైన అప్‌డేట్ ఇస్తున్నా. సల్మాన్‌సార్‌కి జోడీగా 'సికిందర్'లో నటిస్తున్నా. ఈ అవకాశాన్ని గౌరవంగా, గర్వంగా భావిస్తున్నా' అని తెలిపింది నేషనల్ క్రష్.

# కన్నప్ప సెట్‌లో ప్రభాస్

మంచు విష్ణు టైటిల్ రోల్‌ని పోషిస్తున్న భక్తిరస చిత్రం 'కన్నప్ప' శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్నది. ఈ సినిమాలో అక్షయ్‌కుమార్, మోహన్‌లాల్, శరత్‌కుమార్ వంటి అగ్ర నటులు భాగమవుతున్నారు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించనున్నారు. తాజాగా ఆయన ఈ సినిమా సెట్స్‌లో జాయిన్ అయ్యారు. శ్రీకాళహస్తి స్థలపురాణం ఆధారంగా శివుడి పరమభక్తుడైన కన్నప్ప ఇతివృత్తంతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. అచంచలమైన భక్తి భావానికి, విశ్వాసానికి ప్రతీకలా ఈ సినిమా అందరినీ మెప్పిస్తుందని చిత్రబృందం పేర్కొంది. ఈ సినిమాలో ప్రభాస్ మానవరూపంలోని నందీశ్వరుడి పాత్రలో కనిపిస్తారని సమాచారం. ఈ చిత్రానికి ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు.





# ఎమోషనల్ ఎంటర్‌టైనర్

మోహన్‌భగత్, సుప్రిత సత్యనారాయణ్, భూషణ్‌కల్యాణ్, రవీంద్రవిజయ్ ప్రధానపాత్రధారులుగా రూపొందుతోన్న ఎమోషనల్ థ్రిల్లర్ 'ఆరంభం'. అజయ్ నాగ్ వి. దర్శకుడు. అభిషేక్ వీటీ నిర్మాత. శుక్రవారం ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రీరిలీజ్ ఈవెంట్‌కి హీరో శ్రీవిష్ణు అతిథిగా విచ్చేసి చిత్ర యూనిట్‌కి శుభాకాంక్షలు అందించారు. ఇంకా నటుడు తిరువీర్, దర్శకుడు నవీన్ మేడారం, వెంకటేశ్ మహా, నటి శివానీ నాగారం కూడా అతిథులుగా హాజరై యూనిట్‌కి విషెస్ తెలిపారు. ఒక మంచి సినిమా నిర్మించామన్న సంతృప్తితో ఉన్నామని నిర్మాతలు తెలిపారు. ఒక అద్భుతమైన కంటెట్ ఉన్న సినిమాలో భాగం అయినందుకు ఆనందంగా ఉందని నటీనటులు సంతోషం వెలిబుచ్చారు. ఈ చిత్రానికి కెమెరా: దేవ్‌దీప్ గాంధీ కుందు, మాటలు: సందీప్ అంగిడి, సంగీతం: సింజిత్ యెర్రమిల్లి.



# గ్యాంగ్‌స్టర్ లంకల రత్న పోరాటం

విశ్వక్‌సేన్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్నారు. మే 31న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. దర్శకుడు మాట్లాడుతూ '1960దశకంలో గోదావరి జిల్లాల్లో చీకటి ప్రపంచం నుంచి ఓ సామాన్యుడు అసామాన్యుడిగా ఎదిగిన వైనాన్ని ఈ సినిమాలో చూపిస్తున్నాం. లంకల రత్న అనే గ్యాంగ్‌స్టర్ పాత్రలో విశ్వక్‌సేన్ కనిపిస్తారు. మునుపెన్నడూ చూడని రీతిలో ఆయన పాత్ర సాగుతుంది. విశ్వక్‌సేన్ సరికొత్త మేకోవర్‌లో కనిపిస్తారు. ఇటీవల విడుదల చేసిన టీజర్‌కు మంచి స్పందన లభించింది. 1960 దశకం నాటి వాతావరణాన్ని కళ్లకు కట్టినట్లుగా ఆవిష్కరిస్తూ ఈ సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతినందిస్తుంది' అన్నారు. నేహాశెట్టి, అంజలి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: అనిత్ మాదాడి, ప్రొడక్షన్ డిజైనర్: గాంధీ నడికుడికర్, దర్శకత్వం: కృష్ణచైతన్య.

# కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న వార్డు కౌన్సిలర్ కోట మదు డాక్టర్ బ్రహ్మం...

**కోదాడ అక్షిత ప్రతినిధి**

పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 22వ వార్డు కౌన్సిలర్ కోట మధు డాక్టర్ బ్రహ్మం శుక్రవారం ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ నల్గొండ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీరారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసేలా ప్రజల్లో చైతన్యం తీసుకు రావాలిఅని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి హస్తం గుర్తుకు ఓటు వేసే విధంగా చొరవ చూపాలి అని ఆమె కోరారు.





ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, టీపీసీసీ డెలిగేట్స్ లక్ష్మీనారాయణ రెడ్డి, ఎర్నేని వెంకటరత్నం బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, నిరంజన్, కమధన చంద్రశేఖర రావు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఖమ్మంలో సామాజిక న్యాయ సాధనలో మహిళల పాత్ర అంశంపై సదస్సు



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 11న శనివారం ఉదయం 10 గంటలకు పాత బస్టాండ్ సమీపంలోని హొటల్ శ్రీధర్ కాన్ఫరెన్స్ హాలులో సామాజిక న్యాయ సాధనలో మహిళల పాత్ర అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆ సమితి అధ్యక్షురాలు భుక్యా ఉపేంద్ర బాయి గౌరవ అధ్యక్షురాలు షేక్ నజీమా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సుకు ముఖ్య అతిథులుగా సోషల్ జస్టిస్ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ జాతీయ మానవ హక్కులు న్యాయ కమిషన్ సభ్యురాలు (ఎన్ హెచ్ ఆర్ జె సి) జమాతే ఇస్లామీ హింద్ ( జే ఐ హెచ్ ) సభ్యురాలు డాక్టర్ ఆయేషా సుల్తానా ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకురాలు స్వాతి రాష్ట్ర బీసీ నాయకురాలు కృష్ణ లత బీసీ రచయిత్రి దానోజు లలిత ఐలమ్మ ఆశయ సాధన సమితి అధ్యక్షురాలు చిట్యాల శ్వేత హాజరవుతున్నారని పేర్కొన్నారు.మహిళ సాధికారత కోసం జరిగే ప్రయత్నంలో ఈ సామాజిక న్యాయ సాధనలో మహిళల పాత్ర ముఖ్యపాత్ర వహిస్తుందని ఉపేంద్ర బాయి నజీమా ప్రకటించారు. మహిళలు ఈ సదస్సుకు అత్యధిక సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# మోసపోతే గోసపడతాం .. నిమ్మల నవీన్ రెడ్డి

అక్షిత న్యూస్ మాడుగుల పల్లి:
అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి , శుక్రవారం మాడుగుల పల్లి మండలం తోపు చర్ల గ్రామం ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి కి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు బీఆర్ఎస్ హాయంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని ఇంటింటికి సంక్షేమ పథకాలు అందాయన్నారు బీఆర్ఎస్ ప్రభుత్వం చివరి ఆయకట్టు వరకు రెండు పంటలకు సాగునీరు అందించి పంటలను కాపాడినామన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చివరి ఆయకట్టుకు సాగునీరు అందక పంటలు ఎండిపోయి రైతులు నష్టపోయారన్నారు గ్యారంటీల పేరు తో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను మరోసారి మోసం చేయాలని చూస్తుందన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, ఎంపీటీసీ కత్తి కనకా రెడ్డి, అంజిరెడ్డి, ఇస్తారి,కార్యకర్తలు తదితరులున్నారు.



# పొన్నం శ్రీకాంత్ సతీమణి కావ్య పుట్టినరోజు సందర్భంగా అన్నదానం....



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల ముదిరాజ్ యువజన సమైక్య మండల అధ్యక్షులు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మండలంలోని మన్సాన్పల్లి గ్రామం చెందిన పొన్నం శ్రీకాంత్ సతీమణి పొన్నం కావ్య పుట్టినరోజు సందర్భంగా జనగామ జిల్లా నెల్లుట్ల గ్రామంలోని 200 మంది నిరుపేద గుడిసె వాసులకు అన్నదానం చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకలితో ఉన్నవారికి ఎంతో కొంత సహాయం చేసే విధంగా ఈ కార్యక్రమాన్ని ఎంచుకున్నామని అన్నారు. ముందు ముందు ఇలాంటి ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపడతామని శ్రీకాంత్ దంపతులు తెలిపారు. గుడిసె వాసులు పొన్నం శ్రీకాంత్ కావ్య దంపతులకు నిండు నూరేళ్లు చల్లగా బ్రతకాలని అన్నదానం మహాదానమని ఈ కార్యక్రమాన్ని ఎంచుకున్నందుకు మీ దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని గుడిసె వాసులు అన్నారు.

# బలరాం నాయక్ గెలిపించడమే లక్ష్యం

**బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు**



**తాడ్వాయి, అక్షిత ప్రతినిధి**

మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరిక బాలరాం నాయక్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించడమే లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ అన్నారు ఈ సందర్భంగాబిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి 30 మంది చేరినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోల్లు దేవేందర్ తెలిపారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దోర బండారి చంద్రయ్య పాక సాంబయ్య పాక రాజేందర్ జనార్ధన్ జగన్ లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ స్లిప్పుల పంపిణీ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గం రాజస్వ మండలాధికారి జి. శ్రీనివాస్ రావు మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డలో పోలింగ్ కేంద్రం సంఖ్య115 పరిధిలో ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పుల పంపిణీని పరిశీలించారు. ఓటర్ స్లిప్పులు తప్పనిసరిగా పంపిణీ చేయాలని, మిస్ కావద్దని ఆయన అన్నారు. మిగిలి పోవద్దని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ టీ. రామకృష్ణ బూత్ లెవల్ ఆఫీసర్ (బిఎల్ ఓ) పాల్గొన్నారు.



# పేదలకు సంక్షేమ ఫలాలు అందాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యం

## –సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సిహెచ్ రాజారెడ్డి

**చేర్యాల,మే 10 అక్షిత ప్రతినిధి:**

దేశంలో పేదలకు సంక్షేమ ఫలాలు అందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి అన్నారు. శుక్రవారం చేర్యాల మండల కేంద్రంలోని సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో కాంగ్రెస్ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలవాలని ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించగా, ప్రచారంలో సీహెచ్ రాజారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ. దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ నిత్యవసర సరుకులపై ధరలను పెంచిందని,అలాగే కార్మికులకు ఉపయోగపడే 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడులుగా చట్టం తేవాలనుకున్న బిజెపి ఐదు కోట్ల మంది కార్మికులు తీవ్రంగా వ్యతిరేకించినా, పట్టించుకోని బిజెపిని అధికారం నుంచి తొలగించాలని కార్మికులు కంకణం గట్టుకున్నారని ఆయన అన్నారు. అందువల్ల ఈ ఎన్నికల్లో కార్మికులు, కర్షకులు పేద ప్రజలు బిజెపిని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ పేరు చెప్పి అధికారంలోకి వచ్చి ఈ రాష్ట్రంలో ఏడు లక్షల కోట్ల అప్పుచేసిన బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు అడిగే నైతిక హక్కులేదని, రాష్ట్ర సంపదను దోచుకున్న బీఆర్ఎస్ నాయకులను ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇలాంటి రాజకీయ వాతావరణంలో దేశ రక్షణ భద్రత కొరకు మైనార్టీల, పేద ప్రజల సంక్షేమం




కొరకు ఇండియా కూటమిలో భాగస్వామి అయిన కాంగ్రెస్ పార్టీకి భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐగా సంపూర్ణ మద్దతిస్తూ తమ కార్యకర్తలు గెలిపించడం కోసం నిర్విరామంగా కృషి చేస్తున్నారని, ప్రజలంతా అర్థం చేసుకొని చేతి గుర్తుకు ఓటు వేసి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాజారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు అందె అశోక్, సీపీఐ డివిజన్ నాయకులు జంగిలి యాదగిరి, పొన్నబోయిన మమత, నంగి కనకయ్య, రమేష్, రాజు, శ్రీనివాస్, యాదయ్య, కిష్టయ్య, నాగరాజు, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ వీడి హస్తం గూటికి

**కొడంగల్,అక్షిత ప్రతినిధి:**

కొడంగల్ నియోజకవర్గం లోని అంగడి రాయచూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గోవింద్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అభివృద్ధి చూసి సర్పంచులు మరియు జడ్పిటిసిలు ఇతర నాయకులు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారు. తిరుపతి రెడ్డి సమక్షంలో తన అనుచరులతో మాజీ సర్పంచ్ గోవింద్, మాజీ జెడ్పిటిసి హనుమంత్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు.






Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

అభివృద్ధికి ఆకర్షితులై .. హస్తం గూటికి



వార్త 8లో




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

శనివారం, 11 మే 2024 పేజీలు : 8


# ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై హస్తం గూటికి

## ఎమ్మెల్యే బిఎల్ఆర్





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం కాల్వపల్లి, కాల్వపల్లి తండా, గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు నిమ్మల సైదులు, మేడబోయిన సైదులు వాంకుడు దులియా, రవి, రమేష్, వెంకన్న, బిఆర్ఎస్‌కి రాజీనామా చేసి స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ...మిగతా 2లో



## పిడికెడు మంది గుప్పిట్లో బిలియన్ డాలర్లు

వార్త 8లో



## కవితమ్మను అధిక మెజార్టీతో గెలిపించాలి

వార్త 8లో

# రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

## మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్



వార్త 2లో



## హోరెత్తిన మునిపంపుల. జేజేలు పలికిన జనం

వార్త 4లో

## క్యామ మల్లేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి



వార్త 2లో



## సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాజమయి ని కలిసి మద్దతు తెలిపిన ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు

వార్త 8లో

# మున్సిపల్ కార్మికులకు చీరలు, పాదరక్షలు పంపిణీ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

అక్షయ తృతీయ సందర్భంగా శుక్రవారం స్థానిక మిర్యాలగూడ వాసవి భవన్లో మున్సిపల్ వర్కర్స్ కిగొడుగులు,చీరలు,పాదరక్షలు, లుంగీలు, టవల్స్, మజ్జిగ ప్యాకెట్స్ , వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ పట్టణ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్,మిర్యాలగూడ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి నాగలక్ష్మి భార్గవ్, ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ జవహర్ బాబు, డిస్ట్రిక్ట్ ఇన్చార్జి పిఆర్ఓ రాయపూడి భవాని,రీజియన్ 8 ఆర్సి రీజియన్ చైర్పర్సన్ వీరవెల్లి పద్మావతి, జోన్ చైర్ పర్సన్ కొప్పురావూరి రమాదేవి,వాసవి క్లబ్ వనిత సెక్రటరీ తల్లం పుష్పావతి, క్లబ్ సభ్యులందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని




పంపిణీ చేశారు.కార్యక్రమానికి సహకరించిన దాతలు అందరికీ కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

## మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్



**వేములపల్లి, అక్షిత ప్రతినిధి :**

ఇండియా కూటమి బలపరిచిన నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని ఆదరించి అఖండ విజయం అందించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి - బిఎల్ఆర్ కోరారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శు క్రవారం వేములపల్లి మండల కేంద్రంలో ఉపాధిహామీపథకం పనిప్రదేశంలో కూలీలను కలిసి మాట్లాడారు.ఈ నెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఈవియం లోని 3వ నెంబరు హస్తం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉపాధి హామీకూలీలను ఆదుకుంటుం దన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీనీ గెలిపించి ప్రజా ప్రభుత్వం సాధించుకున్నామని,అదేవిధంగా దేశంలో కూడా ప్రజా పాలన రావాలంటే ప్రతిఒక్కరూ హస్తం గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పుట్టల సునీత కృపయ్య, వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధని శశిధర్ రెడ్డి, ఎంపిటిసి చలబట్ల చైతన్య ప్రణీత్ రెడ్డి,కాంగ్రేస్, వామపక్ష పార్టీల నాయకులు రావు యల్లారెడ్డి, మాలి కాంతారెడ్డి, తమ్మడబోయిన అర్జున్, నాగవెల్లి మధు, రేగట్టే రవీందర్ రెడ్డి, ఏలే నాగేశ్వర్ రావు, అమిరెడ్డి రాంరెడ్డి, జిల్లా యాదగిరి, సైదులు,పుట్టల వెంకన్న, గురువయ్య, బొంగర్ల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# రఘువీర్ రెడ్డి విజయానికై నేడు అన్ని మండల కేంద్రాలలో బైక్ ర్యాలీ



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి విజయం కోరుతూ ఈ నెల 11న పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని అన్ని మండల కేంద్రాలలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు సిపిఎం రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ తెలిపారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సిపిఎం, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల, అడవిదేవులపల్లి, వేములపల్లి మాడుగులపల్లి మండలాలు, మిర్యాలగూడ పట్టణంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని హనుమాన్ పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి బస్టాండు, రాజీవ్ చౌక్ మీదుగా ఈదులగూడెం చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సిపిఎం కార్యకర్తలు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సిపిఎం నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మూడవత్ రవి నాయక్, పరశురాములు, గుంటోజు వీరాచారి, రామారావు, బాషా పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై హస్తం గూటికి

(మొదటి పేజీ తరువాయి)

అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాల అమలు తీరు చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నామని రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, కాల్వపల్లి మాజీ సర్పంచ్ జంగిలీ లింగయ్య యాదవ్, కాల్వపల్లి తండా గ్రామ శాఖ అధ్యక్షుడు బాదావత్ ప్రతాప్ సింగ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉగ్గిడి అంజయ్య యాదవ్, జెట్టి వెంకటేశ్వర్లు యాదవ్, జంగిలి లింగయ్య యాదవ్, వీరేపల్లి రామరిష్ణారావు పాల్గొన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్త ంగా పలు గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, వెంకటాద్రిపాలెం గ్రామంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని, కొత్తగా పార్టీలో చేరినవారు పాత నాయకులను సమన్వయం చేసుకుంటూ పార్టీ గెలుపుకోసం పని చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# క్యామ మల్లేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

భువనగిరి బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని నీర్నెముల బిఆర్ఎస్ గ్రామ శాఖ నాయకులు కోరారు. శుక్రవారం నీర్నెముల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదేశాల మేరకు భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోరుతూ ఇంటింటికి ప్రచారం, ఉపాధి హామీ కూలీల దగ్గర ప్రచారం నిర్వహించారు. ఈ నెల మే 13 వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ కారు గుర్తు క్రమ సంఖ్య 2 మీద ఓటు వేసి అత్యధిక మెజారితో గెలిపించి భువనగిరి పార్లమెంట్ అభివృద్ధి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు చిప్పలపల్లి రవి, ఆవుల భగవంతం, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఆవుల నరేందర్, సోషల్ మీడియా అధ్యక్షులు ఆవుల శ్రీధర్, మహిళా నాయకురాలు బొజ్జ కోటమ్మ, గ్రామ నాయకులు చల్లమల్ల గోవర్ధన్, జెట్టి యాదయ్య, నోముల ముకేశ్, చరణ్, నవీన్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఈనెల 13 న ఓటుహక్కును వినియోగించుకోవాలి




**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఓటుహక్కు వున్న ప్రతిఒక్కరు తమ ఓటుహక్కును ఈ నెల 13న వినియోగించుకోవాలని ఖమ్మం లోకసభ నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టే అన్నారు. శుక్రవారం ఖమ్మం లోకసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణసామి శంకర నంద్ మిశ్రా లతో కలిసి స్వీప్ కార్యాచరణ లో భాగంగా ఓటరు చైతన్యం కొరకు ఐడిఓసి లోని వివిధ శాఖల అధికారులు సిబ్బందితో చేపట్టిన బైక్ ర్యాలీని నూతన కలెక్టరేట్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. బైక్ ర్యాలీలో రిటర్నింగ్ అధికారి తో పాటు ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి జిల్లా ఉపాధికల్పన అధికారి శ్రీరామ్ జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొని శ్రీశ్రీ సర్కిల్ జెడ్పి సర్కిల్ గుండా ప్రధాన రహదారి వెంట కొనసాగి పెవిలియన్ గ్రౌండ్ వద్ద ముగిసింది. దారిపొడవునా ప్రజాస్వామ్యం ఓటు ప్రాముఖ్యత తెలుపుతూ సాగిన ర్యాలీలో జెడ్పి సెంటర్ వద్ద యువత దేశభక్తి గేయాలకు చేసిన నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.ర్యాలీ ముగింపు సందర్భంగా పెవిలియన్ గ్రౌండ్ వద్ద రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 13న పోలింగ్ విషయమై ప్రతి ఒక్కరిని చైతన్య పరచాలన్నారు.జిల్లాలో పోలింగ్ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతుందన్నారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం జనాభాలో 140 కోట్లతో ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉన్న భారతదేశం అని అన్నారు.

# బహుజన రాజ్యాధికారమే బి ఎస్ పి లక్ష్యం

- బి ఎస్ పి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఐతరాజు అబ్బేందర్
- బి ఎస్ పి కి ప్రజల్లో రోజురోజుకు ఆదరణ పెరుగుతుంది
- బి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రియదర్శిని మేడి







నకిరేకల్ అక్షిత ప్రతినిధి

బహుజన బిడ్డల బతుకులు మారాలంటే బి ఎస్ పి పార్టీ ని గెలిపించాలని బి ఎస్ పి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఐతరాజు అబ్బేందర్ కోరారు. చిట్యాల పట్టణంలో పత్రిక ప్రతినిధుల కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న భువనగిరి పార్లమెంటు బిఎస్పి అభ్యర్థి ఐతరాజు అబ్బేందర్ మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ భారతదేశంలో అతిపెద్ద పార్టీలో మూడవ పార్టీ అయినా పేద ఇంటి బిడ్డను భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా గెలిపించాలని అన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి డబ్బు మూటలతో వచ్చి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారు ఇప్పటివరకు చామల కిరణ్ కుమార్ రెడ్డి నకిరేకల్ నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. అలాగే మరొక పార్టీ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గతంలో టిఆర్ఎస్ పార్టీ తరఫున ఐదు సంవత్సరాలు పార్లమెంట్ సభ్యునిగా భువనగిరికి ఉన్న ఒక్క అభివృద్ధి పని చేయలేదని అన్నారు. ఇప్పుడు బీసీ నినాదం ఎత్తుకొని బీసీ ను ఓటు వేయాలని అడగడానికి మీ ముందుకు వస్తున్నారు కానీ భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంటుకు చేసింది ఏమీ లేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ ప్రాంత సమస్యలపై ఎలాంటి అవగాహన లేదు కానీ గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఉండి భువనగిరి పార్లమెంటుకు నియోజకవర్గానికి అభివృద్ధి పని చేయలేదని అన్నారు. కేవలం కేసీఆర్ వి మాటలు మాత్రమే పనులు మాత్రం నీటి మీది గాలి బుడగలు అని అన్నారు. ఇక్కడి ప్రాంతం పై పూర్తి అవగాహన నాకుంది చిట్యాల మండలంలో అనేక కాలుష్య కర్మాగారాలు ఏర్పాటుచేసి ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా గురిచేస్తున్నారు. అలాగే బ్రాహ్మణ వేలంలో ప్రాజెక్టు ఇప్పటివరకు పూర్తి చేయలేదు కచ్చితంగా వీటిపై పోరాటం చేస్తాము పార్లమెంటులో వాని వినిపిస్తామని అన్నారు భువనగిరి పార్లమెంట్ గడ్డ బిఎస్పి అడ్డాగా మారుతుందని అన్నారు ప్రజల్లో ఎటు చూసినా తీవ్ర అసంతృప్తికి లోనై ఉన్నారు ఏ నాయకునికి ఓటు వేసిన ఏం ఉపయోగం లేదు ఖచ్చితంగా కొత్త వారికి అవకాశం ఇవ్వాలని అనుకుంటున్నారని మేము ఎక్కడ వెళ్లిన ప్రజల నుంచి మంచి స్పందన వస్తుంది కచ్చితంగా భువనగిరి పార్లమెంటు నుండి లక్ష మెజారిటీతో గెలుస్తున్నామని తెలిపారు. అనంతరము బి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి మేడి ప్రియదర్శిని మాట్లాడుతూ బీఎస్పీ అభ్యర్థికి ప్రజల్లో మంచి స్పందన వస్తుందని బడుగు బలహీన వర్గాల బిడ్డ ఐతరాజు అబేందర్ అని గెలిపిస్తే పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడతాడు పార్లమెంటులో మన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ వాని వినిపిస్తాడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎర్పుల రాజా రావు, నియోజకవర్గ ఇంచార్జి మర్రి శోభ, నియోజకవర్గ అధ్యక్షులు గుని రాజు, నియోజకవర్గ ఉపాధక్షులు పావిరాల నర్సింహా యాదవ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎ డ్ల విజయ్, నియోజకవర్గ కోశాధికారి మునుగోటి సత్తయ్య, నార్కట్ పల్లి మండల అధ్యక్షులు చెరుకుపల్లి శాంతి కుమార్, చిట్యాల మునిసిపల్ అధ్యక్షులు అవిరెండి ప్రశాంత్, గ్యార మారయ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్‌ను వీడి బిజెపిలో చేరిన ఎంపీటీసీ



అక్షితన్యూస్ ఘట్కేసర్ శుక్రవారం 10

ఘట్కేసర్ మండలం వెంకటాపురం ఎంపీటీసీ నిరుడు రామారావు శుక్రవారం స్థానిక ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి మల్కాజిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ కాషాయపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. సమన్వయంతో పనిచేసి మల్కాజ్గరిలో బీజేపీ జెండా ఎగరవేయాలని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.

# బరోడా బ్యాంక్‌ను మోసం చేసిన కస్టమర్

## నకిలీ బంగారం తనకా పెట్టి

## 56 లక్షలు లోన్

## బ్యాంకు సిబ్బందిపై పలు అనుమానాలు

గరిడేపల్లి అక్షిత న్యూస్.

బరోడా బ్యాంకులో నకిలీ బంగారం తనకా పెట్టి 56 లక్షలు ఘరానా మోసం చేసిన వైనం వెలుగులోకి వచ్చింది. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయినిగూడెం లో ఉన్న బ్యాంక్ ఆఫ్ బరోడా లో నేరేడుచర్ల మండలం వైకుంటపురం గ్రామానికి చెందిన కేశవరపు రాజేష్ అనే వ్యక్తి గతంలో బంగారం షాపులో పనిచేశాడు. రాజేష్ 2023 మే నెలలో గరిడేపల్లి మండలం రాయని గూడెం గ్రామంలో ఉన్న బ్యాంక్ ఆఫ్ బరోడా రాయిని గూడెం శాఖ లో తాను తన బంధువుల పేర్లతో సుమారు కేజీన్నర బంగారం తనకా పెట్టి సుమారు 56 లక్షల రూపాయలు లోన్ తీసుకోవడం జరిగింది. లోన్ తీసుకొని సంవత్సరం దాటిన సందర్భంగా బ్యాంకు ఉన్నతాధికారులు బ్యాంకులో ఆడిట్ జర్పినారు. ఈ ఆడిట్లో రాజేష్ తనకా పెట్టిన బంగారం నకిలీ ది అని తేల్చినారు. వెంటనే బ్యాంకు మేనేజర్ గరిడేపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. లోన్ ఇచ్చే సందర్భంలో బంగారాన్ని తనిఖీ చేయకుండా లోన్ ఇచ్చిన విషయంలో బ్యాంకు సిబ్బందిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సిబ్బంది పాత్ర పై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. దీని వెనక ఎవరెవరి హస్తం ఉన్నది అనేది పోలీసు దర్యాప్తులో తేలనుంది.



# హొూరెత్తిన మునిపంపుల.. జేజేలు పలికిన జనం

## జహంగీర్ సొంత గ్రామంలో అపూర్వ ఆదరణ

## ఊరి బిడ్డకే ఓటేస్తామంటూ భరోసా

## బీజేపీ ప్రజలకు శత్రువు... కార్పొరేట్లకు మిత్రువు

## సాయిబాబు



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

హొూరెత్తిన మునిపంపుల. జేజేలు పలికిన జనం. పసిబిడ్డ మొదలు పండు ముసలి వరకు ఎర్ర జెండాలు పట్టి జేకొట్టారు. అడుగడుగునా అపూర్వ ఆధరణ చూపారు. బోనమెత్తి... బొట్టు పెట్టి ఘన స్వాగతం పలికారు. ఊరి బిడ్డ జహంగీర్ రాక కోసం ఎదురుచూశారు. బారులు తీరి భారీ ర్యారీ నిర్వహించారు. మా ఊరి బిడ్డ ప్రజల మనిషి జహంగీర్ కే ఓటు వేస్తామంటూ భరోసా ఇచ్చారు. గురువారం మునిపంపుల గ్రామంలో సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్ ఎన్నికల ప్రచార సభ నిర్వహించడం జరిగింది. ఈ సభ కు ముఖ్య అతిధిగా సీపీఎం కేంద్ర నాయకులు సాయిబాబు హాజరై మాట్లాడారు. పదేళ్ల దేశాన్ని పాలించిన బీజేపీ ప్రజల పాలిట శాపంగా మారిందాన్నారు. రైతులు, కార్మికులు, కూలీలు, దళితులకు వ్యతిరేకంగా పనిచేసిందనారు. ఆధాని, అంబాని లాంటి కార్పొరేట్లకు లాబాలు తెచ్చే విధానాలు తప్ప పేదలకు మేలు చేసింది లేదన్నారు. సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ ప్రజల కోసం పోరాడుతున్న జహంగీర్ ను భారీ మెజార్టితో గెలిపించాలని కోరారు. బీజేపీ, కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులు ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదన్నారు.నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యలపై ఉద్యమించే జహాంగిర్ ను గెలిపిస్తే ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగంగా ఉంటుందన్నారు.డబ్బు ప్రలోభాలతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లను దండుకుని మళ్ళీ ప్రజలను వంచించాలని చూస్తున్న పాలక పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు.జహంగీర్ మాట్లాడుతూ మునిపంపుల బిడ్డగా పార్లమెంట్ కు పోటీచేసే అవకాశం వచ్చినందున ఈ ప్రాంత ప్రజలంతా రాజకీయాలకు అతితంగా ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.నిస్వార్థంగా,నిజాయితీగా గత ముప్పై ఐదు సంవత్సరాలు ప్రజా జీవితంలో ఉన్నానని అన్నారు. గెలిస్తే రామన్నపేట మండలానికి గోదావరి నీళ్ళు తీసుకువస్తానని,మూసీ ప్రక్షాళనకు పార్లమెంటులో ప్రశ్నిస్తానని అన్నారు.గ్రామ గ్రామానికి డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు కృషి చేస్తానని మునిపంపుల గ్రామమే నాకు రాజకీయ పాఠశాల అని అన్నారు. ఈ సభలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోకరెడ్డి, జిల్లా కమిటి సభ్యులు జల్లల పెంటయ్య, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు వేముల ఆనంద్,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, శాఖ కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు జంపాల అండాలు, తాళ్ళపల్లి జితేందర్, భూడిద భిక్షం,చంద్రశేఖర్,ఉమాపతి, రమేష్, గంటేపాక శివ కుమార్,మేడి బాషయ్య,

# మృతుల కుటుంబాలకు మంత్రి పొంగులేటి పరామర్శ



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం సమీపంలో ప్రమాదవశాత్తు మున్నేరు హైవే పిల్లర్ గుంతలో పడి మృతి చెందిన ముగ్గురు పిల్లల కుటుంబ సభ్యులను తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఖమ్మం నగరంలోని రామ చంద్రయ్య నగర్ లో నివాసముంటున్న వారి ఇళ్లకు వెళ్లి మృతదేహాలకు నివాళులు అర్పించారు.ఘటన తనను తీవ్రంగా కలచి వేసిందని బాధపడ్డారు.బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

# చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కై ఇంటింటా ప్రచారం

**చేర్యాల,మే 10 అక్షిత ప్రతినిధి:**

భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల్ల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు శుక్రవారం చేర్యాల పట్టణ కేంద్రంలో ఇంటింటా



ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాటం మల్లేశం మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించడం జరిగింది. దేశంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే బడుగు బలహీన వర్గాలు మరియు మైనార్టీలకు సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు. భారత రాజ్యాంగా న్ని మారుస్తామని చెప్తున్న బిజెపి ప్రభుత్వాన్ని ఎన్నికల్లో గద్దె దించాలని దళిత వర్గాల వారికి సూచిస్తూ, చేతి గుర్తుకు ఓటు వేసి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరడం జరిగింది. ఈ సందర్భంగా ప్రచారంలో సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర మైసగళ్ళు గణేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మ శ్రీనివాస్, భూమిగారి జనార్ధన్, కోరే శ్రీశైలం, ఎర్రోళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే ప్రజా పాలన

## కాంగ్రెస్నుగెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

## ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి



**కోదాడ అక్షిత ప్రతినిధి**

కూటమి బలపరిచిన నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని ఆదరించి అఖండ మెజారిటీ అందించాలని కోదాడ నియోజకవర్గం శాసన సభ్యురాలు నలమాల ఉత్తమ్ పద్మావతి రెడ్డి కోరారు శుక్రవారం17వ వార్డు కౌన్సిలర్ బతినేని హనుమంతరావు ఆధ్వర్యంలో ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రజా పాలన రావాలంటే ప్రతి ఒక్కరు వస్తాం గుర్తుకు ఓటు వేయాలని కోరారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగు తుందని అన్నారు 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కోదాడ నియోజకవర్గంలో అధిక మెజార్టీ తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహబూబ్ జానీ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రామినేని శ్రీనివాసరావు దాదావలి కాసిం సత్యనారాయణ మల్లారెడ్డి అఖిల్ రెడ్డి ప్రసాదు భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డికి మద్దతుగా టిడిపి ప్రచారం



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం 9వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ లోకసభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డికి మద్దతుగా తెలుగుదేశం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు డివిజన్లోని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు.చేతి గుర్తుకు ఓటు వేసి లౌకిక ప్రజాస్వామ్య పార్టీ ని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఖమ్మం నగర అధ్యక్షుడు వద్దెం విజయ్ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి గుత్తా సీతయ్య టిఎన్టీయుసి రాష్ట్ర నాయకుడు వాసిరెడ్డి భాస్కరరావు ఖమ్మం నగర ప్రధాన కార్యదర్శిలు పారిస్ వెంకన్న గుండె పిన్ని నాగేశ్వరావు 9వ డివిజన్ అధ్యక్షుడు కోవెలమూడి జగదీష్ డివిజన్ తెలుగుదేశం కాంగ్రెస్ సిపిఎం కార్యకర్తలు ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.



# వాత్సల్య ఫార్మసీలో స్నాతకోత్సవ సందడి






**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :**

భువనగిరి శివారులో గల అనంతారంలో వాత్సల్య ఫార్మసీ కళాశాల నందు వార్షికోత్సవ మరియు స్నాతకొత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఎంపల్ల పాపారావు విశిష్ట అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా డ్రగ్ ఇనిస్పెక్టర్ జె. అశ్విన్ కుమార్ మరియు ప్రత్యేక ఆహ్వానితులుగా యాదాద్రి భువనగిరి జిల్లా డిప్యూటీ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శిల్పిని , వాత్సల్య ఫార్మసీ కళాశాల చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్, వాత్సల్య ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జిలకర వెంకట సురేష్ , వాత్సల్య ఫార్మసీ కళాశాల ట్రిజరర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా స్వాగత గీతంతో వాత్సల్య కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థిని కుమారి జ్యోతి చేసిన నృత్యం ఆహుతులను అలరించింది. తదనంతరం వారిని నిష్ణాతులను చేయడమే వాత్సల్య కళాశాల ప్రధాన లక్ష్యం అని అన్నారు. తమ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయి ర్యాంకులను సాధిస్తూ ముందు వరుసలో ఉన్నారన్నారు. పీజీ స్థాయి జీప్యాట్ పరీక్షలలోను తమ సత్తాను చాటుతారన్నారు. ఫైనల్ ఇయర్ విద్యార్థులను క్యాంపస్ సెలక్షన్ల కొరకు తమ ఫ్యాకల్టీ, విద్యార్థులు అందరినీ సిద్ధం చేస్తున్నట్టుగా చెప్పారు. వాత్సల్య కళాశాలలో సాధారణ విద్యార్థులను సైతం ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతూ అసాధారణ ఫలితాలు సాధిస్తూ యూనివర్సిటీ స్థాయి ర్యాంకులు సాధిస్తున్నారన్నారు. వాత్సల్య ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జిలకర వెంకట సురేష్ మాట్లాడుతూ, ఉద్యోగ అవకాశాల గురించి మరియు వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ వారు సూచించిన మేరకు ప్రతి ఒక్క ఫార్మసీ విద్యార్థిలు ముఖ్యంగా అలవర్చుకోవలసిన ఏడు గుణగణాలగురించి (సెవెన్ స్టార్ ఫార్మసిస్ట్) వివరించినారు. ఈ గుణ గుణాలన్నీ అలవర్చుకోవటం వలన విద్యార్థులు సులువుగా వారు



ముఖ్య అతిథి యాదాద్రి భువనగిరి జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ వై పాపారావు సభను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి విద్యార్థి కూడా ఆరు రకాల మంచి అలవాట్లు అలవర్చుకోవాలని విద్యార్థులు ఆత్మస్థైర్యం పట్టుదల అలవర్చుకోవాలని అన్నారు. విద్యార్థులు ఒకే రకమైన మూస ధోరనిలో పోకుండా వివిధ రకాలుగా వారి వారి రంగంలో నిష్ణతలుగా తయారు కావాలని ఆకాంక్షించారు.విశిష్ట అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా డ్రగ్ ఇనిస్పెక్టర్ జె. అశ్విన్ కుమార్ మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అందరికీ 30 కంపెనీలలో తన తరపున ఉద్యోగాలు ఇప్పించుటకు నా వంతు కృషి చేస్తానన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా యాదాద్రి భువనగిరి జిల్లా డిప్యూటీ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శిల్పిని మాట్లాడుతూ కాలానుగుణంగా మారుతూ వచ్చిన మార్పులకు అనుగుణంగా శ్రీకారం చుట్టాలని స్రీలు వారి యొక్క విద్యను కొనసాగించాలని, తద్వారా తన కాళ్ళపై తాను నిలబడి ఒక శక్తిగా మారాలని కోరారు.ొవాత్సల్య ఫార్మసీ కళాశాల చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులకు చదువుతోపాటు పరిశ్రమలకు కావలసిన అన్ని రకముల నైపుణ్యతలను నేర్పిస్తూ నిర్దేశించుకున్న గమ్యములను చాలా సులువుగా చేరుకుంటానని సూచించినారు. వాత్సల్య ఫార్మసీ కళాశాల ట్రిజరర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు. తదనంతరం ఉన్నత చదువుల వైపు అడుగులు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారిలో మొదటగా యాదాద్రి భువనగిరి జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఎంపల్ల పాపారావు , యాదాద్రి భువనగిరి జిల్లా డ్రగ్ ఇనిస్పెక్టర్ జె. అశ్విన్ కుమార్ ,వాత్సల్య ఫార్మసీ కళాశాల చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ొవాత్సల్య ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ జిలకర వెంకట సురేష్ ొవాత్సల్య ఫార్మసీ కళాశాల ట్రిజరర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అధ్యాపకులు ప్రొఫెసర్ డాక్టర్ శరత్ చంద్ర, ప్రొఫెసర్ రంగా అసోసియేట్ ప్రొఫెసర్ సురేంద్ర , డాక్టర్ సౌజన్య, అసిస్టెంట్ ప్రొఫెసర్ , వెంకటేష్, గణేష్, సునీల్, భవానీ , అశ్విని లైబ్రేరియన్ ఉమా, ఎకౌంట్స్ డిపార్ట్మెంట్ గోపాలకృష్ణ, శంకర్ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థుల ఆటపాటలతో వాత్సల్య కళాశాల ప్రాంగణం పండగ వాతావరణంలా మారిపోయింది.

# గులాబీని వీడి హస్తం గూటికి


## కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి రఘువీర్ రెడ్డి గెలుపుకై కృషి

## మాజీ ఎంపిటిసి ఇళ్ల నాగరాజు



**త్రిపురారం, అక్షిత న్యూస్:**

నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి నాయకత్వంలో నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి విజయంకోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తానని మాజీ ఎంపిటిసి ఇళ్ల నాగరాజు అన్నారు. శుక్రవారం ఎంపీపీ సలహాదారు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు బుచ్చి రెడ్డిల ఆధ్వర్యంలో నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి సమక్షంలో తన అనుచరులు మాజీ ఉపసర్పంచ్ బైరెడ్డి నర్సిరెడ్డి, పేరుపంగ రాజు, బాల్తి రవీంద్ర, బాల్తి జానకిరాముడు, కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు అలివేలు ప్రసాద్ భారతి, రామకృష్ణ, దొంగరు లింగయ్య, ఇండ్ల వెంకటయ్య, భారతి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# పదవుల ద్వారా ఆస్తులను కాపాడుకోవడానికి పాలక పార్టీల అభ్యర్థుల పోటీ..

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..



చేవెళ్ళ ఎంపి గా ఎంసిపిఐ(యు) పార్టీ ని గెలిపిస్తే చట్టసభలలో ప్రజల గొంతుకనవుతాం ప్రజల గొంతుక అవుతాం అని ఎంసిపిఐ(యు) అభ్యర్థి వనం సుధాకర్ అన్నారు శుక్రవారం రోజు చేవెళ్ల పార్లమెంట్ ఎఎన్నికలలో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ వామపక్షాలు బలపరిచిన ఎం సి పి ఐ యు అభ్యర్థి ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎం సి పి ఐ యు అభ్యర్థి వనం సుధాకర్ మాట్లాడుతూ.. అధికారం,పదవుల కోసం ప్రజలను మోసపూరిత మాటలతో ప్రధాన పాలక పార్టీలు ఈ ఎన్నికలలో పాల్గొంటున్నాయి. కుల మత ప్రాంతీయ అసమానతలతో పదవులను పొందే జిమ్మిక్కులను ప్రజలు ఓట్ల ద్వారా తిరస్కరించాలని పిలుపునిచ్చారు. బిజెపి పార్టీ అధికారం కు మళ్ళీ వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని చెబుతుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దేశ ఆర్థిక విధానాన్ని దోపిడీ కార్పొరేట్ పెట్టుబడిదారులకు దార దత్తం చేసి దేశాన్ని దివాళి దించిన చరిత్ర ఉందని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ బంగారు తెలంగాణ పేరుతో పది సంవత్సరాలు తెలంగాణ ప్రజలను మోసం చేసి అప్పుల తెలంగాణ గా మార్చిందని ఆరోపించారు. బిజెపి కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు రంగులు వేరైనా వీటి విధానాలు ఒకటేనని అన్నారు. కోట్ల రూపాయల అధిపతులను ఈ పార్టీలు ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయని వారు రాజకీయ వ్యాపారంగా చూడడానికి ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల మీద మాట్లాడే కమ్యూనిస్టు పార్టీ ఎం సి పి ఐ యు పార్టీ మాత్రమే అని భూ పోరాటాలను ఆర్థిక పోరాటాలను సామాజిక పోరాటాలను ప్రజా ఉద్యమాలు నిర్మించిన చరిత్ర కమ్యూనిస్టులకు మాత్రమే ఉందని సామాజిక మార్పు కోసం ఎం సి పి ఐ యు పాటుపడుతుందని అన్నారు. కంప్యూటర్ గుర్తుతో ఈ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్లో పోటీ చేస్తున్నప్పటికీ ఇక్కడ కార్మిక రైతు సామాన్య మధ్యతరగతి ప్రజల సమస్యలను పార్లమెంట్లో చట్టసభలలో ప్రజల గొంతుకై వినిపిస్తుందని అన్నారు ఎల్లవేళల ప్రజల కోసం పనిచేసే ఎం సి పి ఐ యు పార్టీని కంప్యూటర్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు ఓటర్లకు అయన విజ్ఞప్తి చేశారు. మియాపూర్ ప్రాంతంలోని పోగుల ఆగయ్య నగర్, మక్త మబుపేట్,జేపీఎన్ నగర్, స్టాలిన్ నగర్,సుభాష్ చంద్రబోస్ నగర్, న్యూ కాలనీ,ఓంకార్ నగర్,నడిగడ్డ తండా,టేక్ నరసింహ నగర్, మియాపూర్,ముజాఫర్ అహ్మద్ నగర్ లలో అభ్యర్థి ఇంటింటి ప్రచారం జరిగింది. ఈ కార్యక్రమంలోగ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్,సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్, మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్, సహాయ కార్యదర్శి పల్లె మురళి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కుంభం సుకన్య, రాష్ట్ర కమిటీ సభ్యులు తాండ్ర కళావతి, పి భాగ్యమ్మ, జిల్లా సీనియర్ నాయకులు యార్లగడ్డ రాంబాబు,ఏఐఎఫ్బి డబ్ల్యు రాష్ట్ర నాయకులు గూడ లావణ్య, బి విమల,జిల్లా నాయకులు మైదం శెట్టి రాణి, జయ లక్ష్మి,టీ పుష్పలత,ఎ ఐ యఫ్ డివై నాయకులు బుసాని రవి,దాసరి కీర్తి, కె శరీస్,డివిజన్ నాయకులు యం.చందర్ యం రాజు,దార లక్ష్మి, టీ నర్సింగ్,కె రాజు,పార్టీ నాయకులు వనం రాధా షెల్లా తిరుపతి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# బలరాం నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



మరిపెడ అక్షిత ప్రతినిది:-

మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మరిపెడ మండలంలోని గుండెపుడి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు.గురువారము గుండెపూడి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యములో ఇంటియింటికి ప్రచారం చేసి బలరాం నాయాక్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అసెంబ్లీ ఎన్నికలలో ఏ విధంగా కష్టపడి పని చేశారో అదే విధంగా కష్టపడి బలరాం నాయక్ గెలిపించాలని కోరారు. కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఎలాంటి సమస్య అయినా సులభంగా పరిష్కరించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమములో గడ్డం వెంకట్ రెడ్డి, గడ్డం దామోదర రెడ్డి , సూరబోయన ఉప్పలయ్య, రేఖ శ్రీను, పులుసు మల్లేశం, పెద్దపులి శ్రీను, బింగి లింగస్వామి, ఓర బాబు,యూత్ నాయకులు రేఖ నరేష్,రేఖ ప్రవీన్, బోడపట్ల యాకస్వామి, రేఖ రేణు, పులుసు రాజశేఖర్ , నాగేంద్ర చారి, బింగి అశోక్ సూరబోయిన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ కృష్ణయ్య పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

-ఖబర్దార్ బీసీ వ్యతిరేకుల్లారా

-నారాయణవరపు శ్రీనివాస్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు

-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి

ఖమ్మం/అక్షిత బ్యూరో :

బీసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ శ్రీ కాళహస్తి నియోజకవర్గం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య పై దాడి చేయటం హేయమైన చర్య అని ఆర్ కృష్ణయ్య పై దాడి యావత్ బీసీ సమాజంపై దాడిగా పరిగణిస్తున్నామని వారు అన్నారు.ఇలాంటి పిరికిపంద రాజకీయాలకు ఎవరూ భయపడరని ప్రజాస్వామ్య దేశంలో మాట్లాడే ఎటువంటి స్వేచ్ఛని హరింపజేసే ఇటువంటి చర్యలు దురదృష్టకరమని అందుకే మతోన్మాద పార్టీ భారతీయ జనతా పార్టీని ఈ తెలుగు రెండు రాష్ట్రాల నుంచి తరిమికొట్టాలనీ వారు పిలుపునిచ్చారు.గత 5 దశాబ్దాలుగా బీసీలు చదువుకోవాలని ఉద్యోగాలు చేయాలని అధికారంలో వాటా కోసం పోరాడి 12 వేలకు పైగా ఉద్యమాలు చేశారు.బీసీలు చదువుకోవడానికి రెండు రాష్ట్రాలలో 600 బీసీ హాస్టల్స్ ను 1500 ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకులాలును ఏర్పాటు చేయించారు.అలాగే దేశంలో ఎక్కడా లేనివిధంగా ఫీజు రియంబర్స్మెంట్ స్కీం పెట్టించారనీ అధికారంలో వాటా పంచాయతీరాజ్ మున్సిపాలిటీ ఎన్నికలలో 34 శాతం రిజర్వేషన్లు పెట్టించారు.ఉన్నత విద్యావంతుడు నిత్యం ప్రతిరోజు బీసీ అభివృద్ధి కోసమే పోరాడుతుంటే ఓర్వలేక దాడి చేస్తారా అని అన్నారు. దాడుల నేపథ్యంలో ఆర్ కృష్ణన్నకు మరింత భద్రత ఏర్పాటు చేయాలని ఎలక్షన్ కమీషన్ ను డిమాండ్ చేశారు.దాడిని నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా నిరసన చేపట్టాలని అన్ని డివిజన్ మండల బీసీ నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నలమాస సుగుణ ఖమ్మం నగర అధ్యక్షులు గద్దె రామ్మోహన్ వెంకటరామయ్య ప్రధాన కార్యదర్శి కేతనబోయి నాగేశ్వరరావు తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చుల పద్మ చారి,జిల్లా నాయకులు మోడేపల్లి వెంకటాచారి పులుసు అశోక్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కమలం పువ్వు గెలుపుకై విస్తృత ప్రచారం

చేర్యాల,మే 10 అక్షిత ప్రతినిధి:

బీజేపీ భువనగిరి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కొరకై, బీజేపీ చేర్యాల మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు ఆధ్వర్యంలో శుక్రవారం చేర్యాల మండలంలోని వేచరేణి గ్రామంలో ఉపాధి హామీ కూలీ పనుల వద్దకు వెళ్లి నరేంద్రమోడీ చేసే అభివృద్ధి పనులను కూలీలకు వివరించి, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విస్తృత ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బూత్ అధ్యక్షులు యాసరేణి శ్రీనివాస్,బీజేపీ నాయకులు వజ్రొజు చంద్రశేఖర్, బొజ్జ కృష్ణ ప్రసాద్, తౌట బాలాజీ, తౌట శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.



# ఓటు హక్కు వినియోగించుకోవడం బాధ్యత: జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావిణ్య

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఓటు హక్కు వినియోగించుకోవడాన్ని బాధ్యత గా భావించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, మెప్మా వారి సహకారంతో ఓటు హక్కు అవగాహన కోసం బస్ స్టాండ్ ప్రాంగణం లో ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాలలో పోలింగ్ శాతం తక్కువగా నమోదు కావడం జరుగుతున్నదని, నగర ప్రజలు ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించి పోలింగ్ ప్రక్రియ లో భాగస్వాములై పోలింగ్ శాతాన్ని పెంచాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రయాణ ప్రాంగణ ఆవరణలో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద కలెక్టర్ ఫోటో తీసుకోవడం తో పాటు ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రిసోర్స్ పర్సన్ లు (ఆర్ పి) వైద్య సిబ్బంది చే ఓటరు అవగాహన ర్యాలీ బస్టాండు నుండి రైల్వే స్టేషన్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి, డి ఎం %డ%హెచ్ ఓ



వెంకటరమణ, డి పి ఆర్ ఓ అయూబ్ అలీ, సి డి పి ఓ విశ్వజ, తహసిల్దార్ ఇక్బాల్, వరంగల్ (తూర్పు) నియోజకవర్గ స్వీప్ నోడల్ అధికారి కోల రాజేష్ కుమార్ గౌడ్, డిపో మేనేజర్ లు మోహన్ రావు, సురేష్ మెడికల్ అధికారులు డా.మానస, డా.అర్చన, డా.పల్లవి, డా.అఖిల్, టి ఎం సి రమేష్, సీనియర్ సిటిజన్ లు డా.రాజేంద్ర ప్రసాద్, మల్లారెడ్డి, సంజీవ రెడ్డి, సి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం దగ్గర జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య పై దాడికి నిరసన



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య పై రాయి దాడి జరిగింది. దీనికి శేరిలింగంపల్లి రైల్వే బ్రిడ్జి చౌరస్తాలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం దగ్గర బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ మరియు ఐక్యవేదిక సభ్యులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ఐదు దశాబ్దాలుగా బీసీల కోసం పోరాడుతున్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, మన బీసీ ముద్దుబిడ్డ అయినా ఆర్ కృష్ణయ్య పై రాయి దాడిని పిరికిపంద చర్య అన్నారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. బీసీలను చిన్నచూపు చూస్తూ బీసీలపై దాడులు చేయాలనుకునే వారికి బీసీలంతా ఐక్యమై పోరాటం చేస్తామని తగిన గుణపాఠం నేర్పుతామని హెచ్చరించారు. ఈ దాడికి నిరసనగా రాష్ట్రంలో జిల్లాలలో మండలాలలో గ్రామాలలో వాడవాడలో బిసి నాయకులు యువకులు మహిళలు పెద్ద ఎత్తున నిరసన తెలపాలని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ అన్నారు నిరసన కార్యక్రమంలో బిసి ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ సీనియర్ జర్నలిస్ట్, శేరిలింగంపల్లి యాదవ సంఘం ఉపాధ్యక్షులు అందేలా సత్యనారాయణ యాదవ్, రాష్ట్ర బీసీ నాయకులు యాదయ్య, ఉమా శంకర్, తిరుపతయ్య సాగర్, రాజేష్, వెంకటేష్, దశరథ్, పాండు, రాము, మల్లేష్, రవి, సునీల్, రమేష్ మరియు బీసీ నాయకులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి

## -ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ తెలిపారు.శుక్రవారం రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కార్మికుల వద్దకు వెళ్లి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ కింద రోజుకు 400 రూపాయలు ఇవ్వనున్నట్టు తెలిపారు. పిల్లల చదువుల కోసం పట్టణ ప్రాంతాలకు వలస వెళ్ళే వారికీ ఉపయోగకరంగా ఉంటుందన్నారు కార్మిక న్యాయం కింద ఆరోగ్య హక్కు చట్టం ద్వారా ప్రతి కార్మికునికి ఉచిత నిత్యవసర రోగ నిర్ధారణ పరీక్షలు మందులు మరియు ఆపరేషన్లతో కూడిన ఆరోగ్య రక్షణ కల్పించబడునని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఐదు న్యాయాలను తప్పక అమలు చేయడం జరుగుతుందని అన్నారు సమన్యాయం రైతు న్యాయం కార్మిక న్యాయం యువ న్యాయం మహిళా న్యాయం ఇలా అన్ని రకాల ప్రజలకు మేలు చేకూర్చే కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.డిగ్రీ పట్టా పొందిన వెంటనే 8500 జీతంతో ఒక సంవత్సరం ట్రైనింగ్ అలవెన్స్ ప్రతి పేద ఇంటి ఇంటి పెద్ద మహిళా అకౌంట్ లో సంవత్సరం 1,00,000 వేయనున్నట్లు తెలిపారు రైతులకు ఎంఎస్పీ





చట్టం చేయుట దగ్గరి నుంచి గ్యారెంటీ లు అమలు చేస్తామని బ్యాలెట్ బాక్స్ మీద మూడో నెంబర్ ఎదురుగా ఉన్న హస్తం గుర్తుకు ఓటు వేసి అభివృద్ధి సంక్షేమానికి పట్టం కట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు పాపులు సీనియర్ నాయకులు మారం కరుణాకర్ రెడ్డి కిసాన్ కాంగ్రెస్స్ ఉపాధ్యక్షులు కొంటెముక్కల్ నాగేశ్వర్ రావు రబ్బానీ గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బలరాం నాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**మరిపెడ అక్షిత ప్రతినిది:-**

మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని,మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రజలను కోరారు.శుక్రవారము ప్రభుత్వ విఫ్,డోర్నకల్ ఎమ్మెల్యే జటోత్ రామచంద్ర నాయక్ ఆధ్వర్యములో మరిపెడ మండల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో ఏ విధంగా కష్టపడి పని చేశారో అదే విధంగా కష్టపడి బలరాం నాయక్ గెలిపించాలని కోరారు. కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఎలాంటి సమస్య అయినా సులభంగా పరిష్కరించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమములో పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిద్ధాం

**వరంగల్ , అక్షిత బ్యూరో:**

వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ ఆదేశానుసారం వరంగల్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుకు ఓటేసి గెలిపించగలరని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో 13వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ముఖ్య నాయకులు,మహిళా నాయకులు బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.



# పిడికెడు మంది గుప్పిట్లో బిలియన్ డాలర్లు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:**

దేశంలో అసమానతలు పెరిగిపోతున్నాయని రాష్ట్ర హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. స్థానిక యుటిఎఫ్ టీచర్స్ భవన్ లో ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాస్వామ్య పరిరక్షణ సభలో ఆయన మాట్లాడుతూ కొంతమంది చేతిలో బిలియన్ డాలర్లు ఉన్నాయని, పేదలు మరింత పేదలుగానే ఉన్నారని అన్నారు. మోడీ పాలనలో సామాన్యులు, పేదలకు ఎలాంటి మేలు ఒరిగిందేమీ లేదని ఆయన అన్నారు. పైగా ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలో పడేసే సూచనలు మోడీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. మళ్ళీ మోడీ పాలనలోకి వస్తే ఎన్నికలుండవని నియంత పాలన ఉంటుందని హెచ్చరించారు. సమావేశంలో సామాజికవేత్త డాక్టర్ జె.రాజు, చీదల్ల యాదయ్య, మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎ. అజీజ్, బాధ్యులు ఎం.ఎ. జబ్బార్, ఎం.ఎ. ఖాదర్, యూసుఫ్ జిలానీలున్నారు.

# కవితమ్మను అధిక మెజార్టీతో గెలిపించాలి

**మరిపెడ అక్షిత ప్రతినిధి:-**

మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోతు కవితమ్మను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆర్ల గడ్డ తండా ప్రజలను డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ డిఎస్ రెడ్యా నాయక్ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ గెలిచి చేసింది ఏమి లేదని తెలిపారు. ఈ కార్యక్రమములో మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ శ్రీ గుడిపూడి నవీన్, రాంబాబు, మున్సిపల్ చైర్మన్ సింధూర రవికుమార్, బుచ్చి రెడ్డి గారు గడ్డం వెంకన్న, పేపర్ శీను, బాలాజీ, గంగసిరి కృష్ణ, జాటోత్ కౌసల్య గణేష్, ధారావత్ శీను,రమేష్, మూడు భీమా, సోమన్న, రవి, పార్టీ అధ్యక్షులు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాజమయి ని కలిసి మద్దతు తెలిపిన ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు

## -ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు ఖమ్మం జిల్లా ఇన్చార్జి లంక వెంకటేశ్వర్లు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపాన మాదిగ ఆధ్వర్యంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాజమయి ని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు ఖమ్మం జిల్లా ఇన్చార్జి లంక వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. జరిగింది. కాంగ్రెస్ పార్టీకి మాదిగల సంపూర్ణ మద్దతు ఉందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బూరుగడ్డ వెంకటేశ్వర్లు మాదిగ సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి హెచ్ హరీష్ హెచ్ వెంకటేశ్వర్లు మాదిగ వేంసూరు మండల అధ్యక్షుడు మేకల వెంకటేశ్వర్లు కల్లూర్ మండల అధ్యక్షుడు వేల్పుల జానీ మండల నాయకులు మేకల పుల్లయ్య కోటపర్తి శేషయ్య గద్దల ప్రసాద్ మేకల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి ఆకర్షితులై .. హస్తం గూటికి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మాడ్గులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వేణు గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు భారీగా చేరుతున్నారు. శుక్రవారం మండలంలోని పాములపాడు గ్రామంలో ఎంపిటిసి యాతం కళింగరెడ్డి, చిరుమర్తి గ్రామంలో గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ నాంపల్లి శ్రీశైలం, భీమనపల్లి గ్రామంలో గ్రామశాఖఅధ్యక్షుడు రమేష్ ల ఆధ్వర్యంలో 300 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి మండల కాంగ్రెస్, పార్టీఅధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి మూడురంగుల జెండాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పాములపాడు ఎంపిటిసి యాతం కళింగరెడ్డి, చిరుమర్తి గ్రామ పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ నాంపల్లి శ్రీశైలంలు మాట్లాడుతూ తెలంగాణ రాష్టములో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు ఆకర్షితులమై అభివృద్ధిలో భాగస్వామ్యం పొంది ఈనెల 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోసం పనిచేసి భారీ మెజారిటీ తీసుకోని వచ్చేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో కొత్తపాత అనే తారతమ్యం లేకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కుటుంబంల కలిసి మెలిసి నల్లగొండ పార్లమెంట్ ఇండియా కూటమి బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని దేశంలోనే అత్యధిక మెజారిటీ తో గెలిపించేందుకు సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన మామిడి సైదులు, ఎర్పుల సైదులు,కుర్రి సైదులు, గడ్డం శ్రీను, కుర్రి నవీన్, బంటు సైదులు, జెర్రిపోతుల శ్రీనివాస్, పగిడిమర్రి శ్రీనివాస్, దామెర్ల శ్రీను, సబ్బు ఆదిరెడ్డి, తోట వెంకట్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, బండి సంపత్ రెడ్డి, తుంగతుర్తి మధు, వే జానీ, చిన్న జానీ, నంద్యాల రవీందర్ రెడ్డి, కోర్ట్ల వెంకటేశం, నర్సయ్య, ఉపేందర్, నాగరాజు, దామెర్ల సంపత్, సంతోష్, రొంపికుంట్ల ఈశ్వారాచారి, నంద్యాల లక్ష్మారెడ్డి, చింతకాయల వీరమళ్లు, వెంకటనర్సు, వెంకన్న, అనిల్, కుంభం వెంకన్న, ఏముల ఉపేందర్, కుర్రి సైదులు వాసు, లక్కపాక గణేష్, యర్కా మధు, దామెర్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# తాళ్ల వెంకటేశ్వర్లు ధాతృత్వం

## నిరుపేద కుటుంబానికి చేయూత

**వేములపల్లి, అక్షిత ప్రతినిధి :**



మండలంలోని ఆమనగల్లు శ్రీశ్రీశ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు తాళ్ల వెంకటేశ్వర్లు ధాత్రుత్వంతో నిరుపేద కుటుంబానికి చేయూతను అందించి ఆసరా కల్పించడం అభినందనీయమని గ్రామ పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ వల్లంపట్ల ఝాన్సీ ప్రవీణ్ అన్నారు. అమనగల్లు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన నర్సింగోజుపార్వతమ్మ-గంగాధర్ దంపతులు వృత్తి పనికి అవసరమైన పనిముట్లు లేక ఇబ్బందులుపడుతున్నారు. విషయం తెలుసుకున్న సామజిక వేత్త శ్రీశ్రీశ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు స్పందించి గంగాధర్ కుటుంబం కులవృత్తి చేసుకునేందుకు అవసరమైన సామాగ్రిని అందజేశారు. శుక్రవారం గ్రామ పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ వలంపట్ల ఝాన్సీ ప్రవీణ్ చేతుల మీదుగా పనిముట్లను పంపిణి చేశారు. అనంతరం మాజీ సర్పంచ్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న నిరుపేద కుటుంబాలను ఆదుకునేందుకు దేవాలయ కమిటీ చైర్మన్ తాళ్లవెంకటేశ్వర్లు అపద్భంధావుడిగా ముందుండి సామజిక సేవా కార్యక్రమాల్లో తనదైన ముద్ర వేసుకున్నారని తెలిపారు. తాళ్ల వెంకటేశ్వర్లును స్ఫూర్తిగా తీసుకోని ప్రతిఒక్కరు సామాజిక దృక్పధంతో ఆపదలో ఉన్న అబాగ్యులకు ఆపన్నాహస్తం అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పత్తిపాటి స్వరాజ్ లక్ష్మి ,కొండ వెంకన్న, చింతకాయల వీరేందర్, కోల మల్లయ్య, జోజి, నాగేష్, అజయ్,వెంకన్న, ప్రేమ్సాగర్, నర్సయ్య, శంకర్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

# గులాబీకి గుడ్ బై ..హస్తం గూటికి ..అశోక్ దత్తులూరి

**మేడ్చల్, అక్షిత బ్యూరో**

చేవెళ్ల పార్లమెంట్ శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ దీనబందు కాలనీ సీనియర్ బిఆర్ఎస్ నాయకులు అశోక్ దుత్తలూరి, రమేష్ చారి,నర్సింహ రావు, మల్లేష్,మురళి, మోహన్ రెడ్డి, మణి కంఠ, యూత్ నాయకులు నవీన్, శేఖర్, వాసు, 50 మంది నాయకులు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ కూకట్ పల్లి డివిజన్ ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ దత్తులూరి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి జరుగుతుందని నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది అని అన్నారు.

